
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 17, జూన్ 2024 16 పేజీలు





2 లో..

# కరెంట్‌పై గ్రామసభలు

- మాజీ విద్యుత్ మంత్రి జగదీష్‌రెడ్డి కోరిన మేరకే న్యాయ విచారణ
- విచారణకు హాజరు కాకపోతే న్యాయవ్యవస్థ చూసుకుంటుంది
- కక్షసాధింపు అంటే అవగాహనా రాహిత్యమే
- రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం
- ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క



**బోనకల్, జూన్ 16, ప్రభాతవార్త**

విద్యుత్ సమస్యల వచ్చినపుడు అధికారులు అందుబాటులో లేరని రాష్ట్రంలో కొన్నిచోట్ల వింటున్నాం.. వీటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించినట్టు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో ఎవరికి



# సరిహద్దు వ్యాపారం.. చతికిలపడబోతున్నది

## తెలంగాణా లిక్కర్ మాఫియాకి చంద్రబాబు దెబ్బ

- తెలంగాణా లిక్కర్ మాఫియాకి చంద్రబాబు దెబ్బ
- ఎపిలో నాణ్యమైన మందుతో కుదేలవుతున్న బోర్డర్ దుకాణాలు
- బోర్డర్ వైన్‌షాపుల అక్రమ లాభాలకు భారీ గండి
- నేటిదాకా సాగిన ఏకఛత్రాధిపత్యం
- మన సరుకు యథేచ్ఛగా ఆంధ్రాకి చేరింది
- ఇకపై మన ఆబ్కారీకి ఎన్‌డిపి తలనొప్పులు

16 లో..

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** పొరుగు రాష్ట్రంలో ఏర్పడ్డ చంద్రాబాబు ప్రభుత్వం తీసుకున్న కొత్త మద్యం పాలసీ.,మన తెలంగాణా సరిహద్దు లిక్కర్ వ్యాపారంమీద తీవ్ర ప్రభావం చూపనున్నది. 2019లో వైసిపి గద్దెనెక్కిన్నాటినుంచీ ఇక్కడి సిండి కేట్ల కు సిరుల వాన కురిసింది. అక్కడ చెత్త బ్రాండ్లు, నాణ్యతలేమి వంటి కారణాలతో మద్యం ప్రియులంతా సరిహద్దులు దాటడం మనకు కొత్త విషయమేం కాదు. గడచిన ఐదేళ్ళుగా దీనిమీద ప్రభాతవార్త అనేక కథనాలను అందించిన విషయం పాఠకులకు విదితమే.



2వ పేజీలో...

# ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, జూన్ 16, ప్రభాత వార్త :**

ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం



మధ్యపేజీలో...

# ఆపద్బాంధవుడు

- -నూతన కలెక్టర్ కనికరం ఇది
- -క్షతగాత్రులకు అండగా ...
- -బాధ్యతలు తీసుకున్న కొద్ది గంటలకే
- -కలెక్టర్ మానవత్వంపై ప్రశంసల జల్లు



# కరెంట్‌పై గ్రామసభలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ సమస్య ఎదురైనపుడు 1912 నెంబర్‌కు ఉచితంగా ఫోను చేయవచ్చునని తెలిపారు. కాల్ సెంటర్ ఫిర్యాదు అందిన వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఫిర్యాదు అన్ని ఆన్‌లైన్‌లో రికార్డు అయి ఉంటాయని వివరించారు. ఎవరికైనా ఆరోగ్య సమస్య వచ్చినపుడు 108 అంబులెన్సు ఏవిధంగా అయితే ఫోను చేస్తారో విద్యుత్ సమస్య వచ్చినపుడు 1912కు ఫోను చేయాలని డిప్యూటీ సిఎం కోరారు. విద్యుత్ రంగ పరిస్థితిపై మా ప్రభుత్వం ఏర్పడగానే అసెంబ్లీలో వాస్తవ పరిస్థితులపై శ్వేత పత్రం ద్వారా చర్చకు పెట్టాం. సభలోని సభ్యులంతా విద్యుత్ అంశంపై మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి నష్టం జరిగిందని కొందరు సభ్యులు తెలిపారు. సభలో పాల్గొన్న విద్యుత్ శాఖ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి లేచి విద్యుత్ కొనుగోలు అంశంపై న్యాయ విచారణ జరపాలని పదే పదే కోరారు. వెంటనే సభా నాయకుడు సిఎం రేవంత్ రెడ్డి పారదర్శకత ఉండేందుకు న్యాయ విచారణకు ఆదేశిస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో రికార్డులు అయి ఉన్నాయి, ఎవరైనా వెళ్లి చూసుకోవచ్చు అని తెలిపారు. కక్ష సాధింపు ధోరణితో జ్యూడిషియల్ విచారణ చేయిస్తున్నారని ఎవరైనా మాట్లాడితే వారిది అవగాహన రాహిత్యంగా భావిస్తున్నట్టు డిప్యూటీ సిఎం తెలిపారు. న్యాయ విచారణ జరగాలని నాటి విద్యుత్ శాఖ మంత్రి కోరగా ఆ పార్టీ నేతలే కక్ష సాధింపు ధోరణి అంటున్నారు, వారి వారికే కక్ష సాధింపుల ఉన్నాయేమో ఎవరికి తెలుసునని డిప్యూటీ సిఎం అన్నారు. ఇందిరా గాంధీ లాంటి మహా నేతలే విచారణ కమిషన్ల ముందు హాజరయ్యారని గుర్తు చేశారు. జ్యూడిషియల్ విచారణ రానని ఎవరైనా అంటే వారి గురించి న్యాయ వ్యవస్థ చూసుకుంటుందని తెలిపారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి అనుభవం



కలిగిన వారు అని తెలిపారు. 'విచారణకు హాజరు కాము, నేను చెప్పిందే వేదం, శాసనం' అంటే వారికి న్యాయ వ్యవస్థపై నమ్మకం లేదని భావిస్తున్నట్లు తెలిపారు. విచారణకు ఆదేశించడం వరకే ప్రభుత్వం పని ఆ తర్వాత విచారణకు తమకు ఎలాంటి సంబంధం ఉండదు, ఎలా విచారిస్తారు, ఎవరెరిని పిలుస్తారు తమకు తెలియని డిప్యూటీ సిఎం అన్నారు.

గత పదేండ్ల పాటు రాష్ట్రంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జమాబందీ లేదు. కొంతమంది పెద్దలకు ప్రయోజనం చేకూర్చేందుకు ధరణి పోర్టల్ తీసుకొచ్చారు. పార్టు బిలోని పెట్టినవి అపహరించేందుకు వెసులుబాటు కల్పించారని డిప్యూటీ సిఎం తెలిపారు. ధరణి సమస్యలపై నిర్ణయం తీసుకుంటామని గతంలోనే చెప్పామని, దానిపై కమిటీ కూడా వేశామని, ఆ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అందరి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత అందరి అభిప్రాయాలు ప్రజలు ముందు పెడతామని డిప్యూటీ సిఎం అన్నారు. దీనికి సంబంధించి సంపూర్ణంగా, పారదర్శకంగా ఉండేలా , ప్రలకు జవాబుదారీగా ఉండేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచం ద్రస్వామి వారి కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవా యిద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగల్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముజమ్మిల్ ఖాన్

**(మొదటి పేజీ తరువాయి..)**

చేపట్టిన బదిలీలలో భాగంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, ఆర్డీఓలు జి. గణేష్, ఎల్. రాజేందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది, మర్యాద పూర్వకంగా



కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.



## ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు

**- సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు ముద్దా భిక్షం**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 :



ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికవర్గం పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు ముద్దా భిక్షం అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులోని డీవీ ఫంక్షన్‌హాలు నందు ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా మహాసభలో పాల్గొని మాట్లాడారు. ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు అందజేయాలని అన్నారు. కార్మికహక్కులను కాపాడవలసిన ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటుపరం చేస్తున్నాయని అన్నారు. కార్మికులు హక్కుల కోసం ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ఐఎఫ్‌టీయూ నిర్వహించే పోరాటాలలో కార్మికవర్గం భాగస్వామ్యం కావాలని కోరారు. తొలుత యూనియన్ జెండాను ఆవిష్కరించి అమరవీరులకు సంతాపం తెలిపారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శి యాకూబ్‌షావలీ, జె.అశోక్, మల్సూర్, రాజేందర్, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, విజయ్, జానయ్య, యాకయ్య, సంజీవరెడ్డి, నర్సింహారావు, భిక్షం, నర్సమ్మ, సరస్వతి, సంపత్, భాస్కర్, రామకృష్ణ, సంజీవ, ధనుంజయ్, రాజ్‌కుమార్, వంశీ, సతీష్‌బాబు, మధు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# త్యాగాలకు ప్రతీక బక్రీద్

**-ఇంచార్జ్ పీవో, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు ఇంచార్జ్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి జితేష్ వి.పాటిల్ అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసీ గ్రామాల లోని ఆదివాసీ గిరిజనులకు, ముస్లిం ఉపాధ్యా యులకు, అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్థు లకు సేవలందిస్తున్న ముస్లిం ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతాంగ ఉద్యమస్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాడండి

**-టీపీటీఎఫ్ నాయకులు రాయల రవికుమార్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

దేశంలోనే కార్మిక హక్కుల కోసం ఐఎఫ్‌టియు నిరంతరం పోరాడుతుందని ఆ పోరాట స్ఫూర్తితో మరిన్ని హక్కుల కోసం కార్మిక వర్గం పోరాడాలని టీపీటీఎఫ్ నాయకులు రాయల రవికుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా ఉపాధ్యక్షులు ములకల్లపి లక్ష్మీనారాయణ అధ్యక్షతన సభ జరిగింది. ఈ



సభలో ఐఎఫ్టీయు జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ, ఐఎఫ్టీయూ ఏరియా నాయకులు కె.శ్రీనివాస్, ధరావత్ నర్సు, పేరబోయిన ఎంకన్న, బొమ్మకంటి రమేష్, జలగం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపీ గాయత్రీ రవిచంద్రకు ఆహ్వానం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో జూలై 6,7 తేదీలలో జరగనున్న రాష్ట్ర స్థాయి సీనియరర్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు రాజ్యసభ సభ్యులు గాయత్రి రవిచంద్రకు ఆహ్వానం లభించింది. తెలంగాణ పవర్ లిఫ్టింగ్ జాయింట్ సెక్రటరీ సిహెచ్.మనోజ్‌కుమార్ హైదరాబాదులో ఉన్న ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి హాజరు కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిస్ట్రిక్ట పవర్ లిఫ్టింగ్ కోశాధికారి జె.సతీష్, ప్రముఖ వ్యాపారవేత్త రాపర్తి రాజా, పవర్ లిఫ్టర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట ఏది..?

### -ప్రమాదాలు జరుగుతున్నా కానీ పట్టింపే లేదు..

### -బిజేపి మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి

కాటారం, జూన్ 16, ప్రభాతవార్త



కాటారం మండలంలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుందని, ట్రాక్టర్ డ్రైవర్‌లను మైనర్ బాలురని పెట్టి అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగిస్తున్నారని బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి ఆదివారం ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేగ నియంత్రణ లేకుండా అధిక వేగంతో ట్రాక్టర్‌లు నడుపడం మూలంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అభివృద్ధి పనుల మాటున అక్రమ ఇసుక రవాణా సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ ఇసుక రవాణా జరుగకుండా, ట్రాక్టర్ డ్రైవర్‌లను వేగ నియంత్రణ పాటించేలా అవగాహన చేపట్టాలని అన్నారు. వ్యవసాయానికి ఉపయోగించే ట్రాక్టర్‌లు రోడ్డెక్కి కమర్షియల్‌గా ఇసుక రవాణా సాగిస్తున్నాయని రెవెన్యూ అధికారులు అట్టి వాటిని గుర్తించి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్ కౌర్‌కి బదిలీ వీడ్కోలు

కాటారం, జూన్ 16, ప్రభాతవార్త



జి/58 బెటాలియన్ సిఆర్‌పిఎఫ్ అధికారి కమాండింగ్‌గా విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్ కౌర్ కాటారం నుండి అస్సాం రాష్ట్రంలో గౌహతికి బదిలీ అయ్యారు. ఈసందర్భంగా సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. కోమల్ ప్రీత్ కౌర్ 2021నుండి ఇప్పిటి రవకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం(అడవిముత్తారం), కాటారంలో విధులు నిర్వర్తించారు. విధి నిర్వహణలో పాటు పలు సివిక్షన్, విద్యార్థులకు మోటీవేక్షన్ కార్యక్రమాల్లో చాలా ఆసక్తిగా పాల్గొనే వారని సిఆర్‌పిఎఫ్ సిబ్బంది తెలిపారు. 2023సంవత్సరం డిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడకలో నారీ శక్తి అనే శకటాన్ని ప్రదర్శించి పారా మిలటరీ బలగాలలో మహిళ సాధికారత ఔన్నత్యాన్ని వివరించారని తెలిపారు. అందుకుగాను ఉత్తమ కంటిన్జెంట్ ట్రోఫిని కూడా అందుకున్నారు. ఇక్కడి జిల్లా పోలీస్ యంత్రాంగంతో కలిసి ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడడంతో సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్ కౌర్ పాత్ర కూడా ఉందన్నారు. కేంద్ర పారా మిలటరీ అయిన సిఆర్‌పిఎఫ్‌లో మహిళా అధికారిగా విధులు నిర్వర్తించి చాలామందికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గణపురం, జూన్ 16, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2004-05 సంవత్సరాల్లో పదోతరగతి కలిసి చదువుకున్న విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. 20ఏండ్ల తర్వాత కలవడంతో ఒకరికొకరు యోగక్షేమాలు అడుగుతూ అప్యాయంగా కలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని గురువులకు పాదాభివందనం చేసి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఆటపాటల మధ్య పూర్వ విద్యార్థుల సంబరాలు జరుపుకున్నారు. ఈవేడుకల్లో ఉపాధ్యాయులు రంగారెడ్డి, సతీష్, వీరయ్య, శ్రీనివాస్, జూమ్ నాయక్, సాంభయ్య, సంపత్, బాలరాజ్, సూర్య కుమారి, అరుణ, పూర్వ విద్యార్థులు ముత్యాల రమేష్, గుంటి నరేష్, గండు మహేందర్, జీడి రాజ్ కుమార్, మోరే కుమార్, రవీంద్రా చారి, రాజు ప్రకాష్, ఎర్రగళ్ల రాజు, యాకూబ్, స్రవంతి, రజిత, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, మరొకరికి తీవ్రగాయాలు

మధిరరూరల్, జూన్ 16, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరికి తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం సాయంత్రం మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా చోటుచేసుకుంది. రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సిరిపురం గ్రామానికి చెందిన ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ కనకపూడి జోజి మృతిచెందగా, కృష్ణాపురం గ్రామానికి చెందిన భూక్యా ప్రసాద్‌కు తీవ్రగాయాలయ్యాయి. సంఘటనాస్థలాన్ని టౌన్ ఎస్ఐ సంధ్య సందర్శించి వివరాలు నమోదు చేశారు. ఆర్కే పౌండేషన్ సహకారంతో తీవ్రంగా గాయపడిన ప్రసాద్‌ను మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంధ్య తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలి




కొత్తగూడెం క్రైం, జూన్ 16 - ప్రభాతవార్త:

బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొత్తగూడెం టూటౌన్ సీఐ తెలిపారు. పోలీస్ సేఁట్షన్ పరిధిలోని ముస్లీం సోదరులతో ఆదివారం ఆయన సమావేశమయ్యారు. పలు సూచనలు చేశారు.

## మంచినీటి పంపును ఏర్పాటు చేయించిన కౌన్సిలర్

కొత్తగూడెం టౌన్, జూన్ 16 - ప్రభాతవార్త:



ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశానుసారం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి చొరవతో మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెంలో ప్రజల సౌకర్యార్థం కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి మంచినీటి పంపును ఏర్పాటు చేయించారు. ప్రజలు పడుతున్న తాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు ట్యాప్ ఏర్పాటు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల బాబు, మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రంగా గాయాలు

నేలకొండపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:



శంకరగిరితండా గ్రామం నందు ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రంగా గాయాలైనాయి. గ్రామంలో రోడ్డు ప్రక్క నుంచి వెళ్తున్న అదే గ్రామంకు చెందిన వృద్దురాలును బైక్ పై వేగంగా వచ్చిన ఒక యువకుడు బలంగా ఢీకొట్టి క్రింద పడటంతో ఇరువురికి తీవ్రంగా గాయాలైనాయి. ఈ ప్రమాదంలో గాయపడిన మోటార్‌సైకిలిస్ట్ పవన్ అమ్మగూడెం గ్రామస్తుడుగా గ్రామస్తులు చెబుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## గంగమ్మ తల్లికి బోనాలు ఎత్తిన భారీగా తరలివచ్చిన మహిళలు



కారేపల్లి, జూన్ 16, ప్రభాతవార్త :

సింగరేణి మండలం తొడిదలగూడెం గ్రామంలో ఆదివారం యాదవ మహిళలు గంగమ్మతల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. బోనం అంటే భోజనం అని అర్థం ఇది అమ్మవారికి నైవేద్య రూపంలో



సమర్పించే భోజనం, మట్టికుండల్లో, రాగికుండల్లో అన్నంతో పాటు కొన్ని సందర్భాల్లో పాలు, బెల్లాన్ని కూడా అమ్మవారికి బోనాల రూపంలో సమర్పిస్తారు. మహిళలు వేపరెమ్మలతో, పసుపు, కుంకుమలతో బోనాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. వ్యవసాయ సీజన్ ఆరంభం కావడంతో అధిక వర్షాలు పడాలని పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకుంటారు. మహిళలు, గ్రామస్తులు భాజా భజంత్రీలతో గజ్జల్లాగు తొడిగి డిజే సౌండ్‌తో నృత్యాలు చేస్తూ బోనాల సమర్పణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు శతమా. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ.... సకాలంలో వరుణుడు కరుణించి, పాడి పంటలు సమృద్ధిగా పండి, పిల్లా జల్లా సంతోషాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆ గంగమ్మ తల్లిని వేడుకున్నామన్నారు. తొలకరి వర్షాలతో ప్రారంభమయ్యే ఈ మాసంలో విగ్రహ దేవతలను ఆరాధించడం యాదవుల సాంప్రదాయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లికి బోనాలు

కారేపల్లి, జూన్ 16,, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కారేపల్లిలో గల పెద్దమ్మతల్లి దేవాలయం నందు ఆదివారం ముదిరాజ్ కులస్తులు గ్రామ ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి బోనాలను ,గ్రామస్తులు ముదిరాజ్ కులస్దులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మతల్లి ఆలయం 8వ వార్షికోత్సవ సందర్భంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్ళు శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండా ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. మత్స్య సహకార సంఘం నాయకులు అధ్యక్షులు తురక నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం భారీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సమస్యలపై ప్రజావాణి

బూర్గంపహాడ్,(ప్రభాతవార్త :

విద్యుత్ సమస్యలపై తాళ్లగొమ్మూరు సబ్‌స్టేషన్ నందు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ సారపాక క్లస్టర్ పరిధి ఏఈ ఉపేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నార్త్ ప్రవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సీఎండీ ఆదేశాలతో నెలలో ప్రతి సోమవారం తాళ్లగొమ్మూరు 33/11 కే.వీ. సబ్‌స్టేషన్ పరిధిలో గల సారపాక సెక్షన్ నందు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అన్ని రకాల విద్యుత్ సమస్యల ఫిర్యాదులు స్వీకరించి సమస్య పరిష్కారం కొరకు ప్రజావాణిను ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ప్రతి వినియోగదారుడు వారి సమస్యలను లిఖితపూర్వకంగా ఇచ్చిన వెంటనే పరిష్కరించేందుకు నివేదిక ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని తెలిపారు.

## ఘనంగా శ్రీశ్రీ సాహిత్య సంస్మరణ సభ

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త :



తెలంగాణ సాహితి భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో యూటీఎఫ్ కార్యాలయం నందు నూతన అధ్యక్షుడు తాతోలు దుర్గాచారి అధ్యక్షతన మహాకవి శ్రీశ్రీ సాహిత్యం సంస్మరణ సభ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శ్రీశ్రీ రచించిన రచనలను, కవితలను ఆలపించారు. శ్రీశ్రీ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పదవి విరమణ పొందిన రాళ్లబండి బాలాజీ రాజు, ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ స్వచ్ఛంద సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కుంజా నాగలక్ష్మి, సోంపాక సీత, జే.ఆర్.మూర్తి, లక్ష్మీకాంతం, ప్రసాద్, వెంకటేశ్వర్లు, రాజశ్రీ, పలువురు గాయకులు, కవులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అన్ని విధాల సహాయ సాకారాలు అందిస్తాం

**-ఖమ్మం టౌన్ ఏసీపీ ఎస్.వి.రమణమూర్తి**

**-సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు మందులు పంపిణీ**

ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త:



తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు మొదటి నుండి పోలీసులు అండగా నిలుస్తూ వస్తున్నారని, వారికి తమ శాఖ ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఖమ్మం టౌన్ ఏసీపీ ఎస్.వి.రమణమూర్తి అన్నారు. ఆదివారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయం వద్ద రక్తదాతలు, రక్తదాన శిబిరాలు నిర్వహించే వారిని సన్మానించి, చిన్నారులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఏసీపీ రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాతలను సత్కరించి, చిన్నారులకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ ద్వారా తలసేమియా చిన్నారులకు గతంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామని, భవిష్యత్‌లో కూడా వారికి రక్తం కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం నగరంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటుకు తాము కృషి చేస్తామని అన్నారు. రక్తదానం చేస్తున్న దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, రక్తదాతలు బోస్ యాదవ్, కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు జె.అంజని, జి.సతీష్, జి.నాగరాజు తదితరులను శాలువాలతో సత్కరించి, మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణ మూర్తి, సంస్థ ఉపాధ్యక్షులురాలు పి.పావని, పి.రవిచందర్, పి.అనిత, పి.ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ బదిలీను నిలుపుదల చేయాలి

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త :



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న ప్రతీక్‌జైన్‌కు వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీపై పంపడాన్ని ఉన్నతాధికారులు, ప్రభుత్వం నిలిపివేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఐటిడిఏ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఎస్పీ డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లుదొర మాట్లాడుతూ .. మా ఆదివాసీల మనసెరిగి అభివృద్ధి పథంలో సహృదయం కలిగిన ప్రాజెక్టు అధికారులు బహు అరుదుగా వస్తుంటారని, అలా మా ఆదివాసీ సంస్కృతిని అవగాహన చేసుకుని, మమ్మల్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తున్న ప్రతీక్‌జైన్‌ను బదిలీ చేయడం బాధాకరమని అన్నారు. ఆదివాసీల అభివృద్ధి ఒక గాడిలో పడుతున్న సమయంలో బదిలీ చేయడం వలన ఆదివాసీ జాతి మేలుకోరి చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆటంకం కలిగే ప్రమాదం ఉందని, ఎక్కువ శాతం ఆదివాసీలు కలత చెందుతున్నారని అన్నారు. కనీసం ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్‌ను, ఈ జిల్లాకు కలెక్టర్‌గా కేటాయించాల్సిందిగా ఆదివాసీ ప్రజల తరుపున కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ కన్వీనర్ రేసు ఆదినారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, కార్యదర్శి శ్యామల గోవింద్, మురళి, పెనుబల్లి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సమస్యలపై ప్రజావాణి

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త :

నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సీఎంఈ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం భద్రాచలం డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయం, అదేవిధంగా ఏఈ, ఈఆర్‌వో కార్యాలయం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఈ జీవన్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో విద్యుత్ సమస్యల గురించి ఫిర్యాదులు సమర్పించవచ్చునని, దీంతో ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## నేడు విద్యుత్ శాఖ సెక్షన్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

చర్ల, (ప్రభాతవార్త :

నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సీఎంఈ ఆదేశాల మేరకు చర్ల మండలం కేంద్రంలోని విద్యుత్ శాఖ సెక్షన్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. అనేక రకాల విద్యుత్ సమస్యలను పరిష్కారం కొరకు ప్రజావాణి వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున ప్రతి వినియోగదారుడు వారి సమస్యలను లిఖిత పూర్వకంగా ఇచ్చి వాటిని వెంటనే పరిష్కారం చేసుకొనుటకు ఒక చక్కటి వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మీ కోసం మేమున్నాం టీం ఔదార్యం

**-నిరుపేదలకు అన్నదానం**

చర్ల, (ప్రభాతవార్త :



మీ కోసం మేమున్నాం టీం చర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారంతపు ప్రతీ ఆదివారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం 300ల మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ .. ప్రముఖ రంగ స్థల కళాకారులు, దర్శకులు బీ.వీ.రావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి, కుమారుల సహకారంతో ఈ అన్నదానం చేశామని, అదేవిధంగా పేద ప్రజల సంక్షేమం కోసం మీకోసం మేమున్నాం సంస్థ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా, వారంతపు అన్నదానాలకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీకోసం మేమున్నాం టీం సభ్యులు, బీ.వీ.రావు శిష్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు నానమాద్రి -బీఎస్పీ

చర్ల, (ప్రభాతవార్త :



చర్ల మండలంలోని లక్ష్మీకాలనీ గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షుడు నానమాద్రి కృష్ణార్జునరావు రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ .. సామాజిక అంతరాలు పోవాలంటే కుల నిర్మూలన తప్పనిసరి అని, కుల నిర్మూలన బహుజనులు రాజకీయ అధికారం సాధించినప్పుడు సాధ్యపడుతుందని నమ్మి బీఎస్పీలో చేరి అద్భుతంగా పనిచేశారు దురదృష్టవశాత్తు మరణించారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు బీఎస్పీ నాయకులు శ్రమిస్తారని అన్నారు. రాజకీయ అధికారంలో వాటా సాధించడమే బహుజనులుగా ఆయనకు ఇచ్చే నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ భద్రాచలం నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ, మైసా శేఖర్, చింతల నవీన్, టింగా సందీప్, తడికల అనిత, హాస్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మత కలహాలకు తావు లేకుండా బక్రీద్‌ను జరుపుకోండి

**-ఏఎస్పీ పరితోష్ పంకజ్**

భద్రాచలం, (ప్రభాతవార్త :



మతకలహాలకు తావు లేకుండా బక్రీద్ పండుగ జరుపుకోవాలని ఏఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఆదివారం ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ హిందూ, ధార్మిక సంఘాలు, ముస్లీం మత సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ... బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి మత వివాదాలకు తావు లేకుండా, లా అండ్ ఆర్డర్‌కు గురికాకుండా పండుగను జరుపుకోవాలని సూచించారు. అనంతరం ముస్లీంలకు ముందస్తు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ సేవలు

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త :

భద్రాచలం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ సేవలు నిర్వహించారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమం వరకు సేవలలో భాగంగా భద్రాచలం రామాలయం శ్రీరామ కోటి లేఖన వేదికను వొలేటి శ్రీనివాసగుప్త ప్రారంభించారు. అనంతరం శ్రీసరస్వతి శిశు మందిర్‌లోని విద్యార్థులకు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ కో.ఆర్డినేటర్ బండారు నరసింహారావు, ఆర్.సీ.విశ్వనాథ్‌గుప్తా, జడ్సీ రేపాక శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షుడు తోకల నాగేశ్వరరావు, కార్యదర్శి అద్దంకిమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఫాదర్స్‌డే నాడు తండ్రి రుణం తీర్చుకున్న కుమార్తె

## తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె

*మధిరరూరల్, జూన్ 16, (ప్రభాతవార్త):*

టెక్నాలజీలోజెట్ స్పీడ్‌తో ముందుకెళ్తున్నా సమాజంలో స్త్రీ, పురుష బేధభావాలు కొనసాగుతూనే ఉన్నాయి. చదువు, ఉద్యోగం, టెక్నాలజీలో పురుషులకు ధీటుగా మహిళలు దూసుకుపోతున్నా పితృకర్మల విషయాల్లో స్త్రీలపై ఆంక్షలు అలాగే ఉన్నాయి. తల్లిదండ్రులు చనిపోతే కొడుకులే కర్మకాండలు చేయాలి. ఒకవేళ వారికి మగపిల్లలు లేకపోతే బంధువుల్లో ఎవరైనా కర్మకాండలు నిర్వహిస్తారు. కానీ... ఇప్పుడు కొంతమంది మహిళల్లో మార్పులొస్తున్నాయి. అలాంటి కట్టుబాట్లకు చెక్ పెడుతున్నారు. మగపిల్లలను కన్నట్లుగానే



తమను కూడా కన్నారు. అలాంటప్పుడు తామెందుకు కర్మకాండలు చేయకూడదంటూ తల్లిదండ్రుల కర్మకాండలు నిర్వహిస్తున్నారు. ప్రతి తండ్రి తన అంతిమ సంస్కారాలు చేసేందుకు కొడుకును వారసుడిగా కోరుకుంటారు. పున్నామ నరకం నుంచి నుంచి తలకొరివి పెట్టిన కొడుకు తప్పిస్తాడని భావిస్తాడు. కానీ కొడుకు కంటే కూతురు తక్కువేం కాదంటూ కూతురే కొడుకై తండ్రికి దహన సంస్కారాలు నిర్వహించి తలకొరివి పెట్టిన సంఘటన మధిర మండలం మాటూరుపేట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. మాటూరుపేట గ్రామానికి ధనిశెట్టి అప్పారావుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అప్పారావు ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. కుమారుడు లేకపోవడంతో కుమార్తె రాజేశ్వరి తండ్రికి తలకొరివి పెట్టి కన్నరుణం తీర్చుకుంది. ఈ సంఘటన ఫాదర్స్‌డే నాడు జరగటం విశేషం. ఈ సందర్భంగా రాజేశ్వరిని పలువురు గ్రామస్థులు అభినందించారు.

# ఆన్‌మ్యాన్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భట్టికి వినతి

*బోనకల్, జూన్ 16, (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా విద్యుత్ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఆన్‌మ్యాన్డ్ కార్మికులు వారి సమస్యలు భట్టికి వివరించారు. ఎన్పీడిసిఎల్ కంపెనీలో 2013 అనగా 10 సంవత్సరాలుగా 1600 మంది అన్‌మ్యాన్డ్ కార్మికులు పని చేస్తున్నారని ఇందులో విద్యుత్ ప్రమాదంలో 60 మంది మరణించారని తమకు ఎటువంటి న్యాయం జరగలేదని తాము విద్యుత్ శాఖలో అతి తక్కువ వేతనంతో ప్రమాదవు అంచుల్లో పని చేస్తున్నామని వివరించారు. తమలో ఎంతో మంది విధులు నిర్వహిస్తూనత ప్రాణాలు కోల్పోయారని, కొందరు అంగవైకల్యం చెందిన దీనస్థితిలో ఉన్నారని, చాలి చాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్నామని,



డిపార్టు ఇచ్చే రూ.13,734లో కాంట్రాక్టు కమీషన్, ఈపిఎఫ్, ఇఎస్ఐ కటింగ్‌లు పోను మిగిలిన వేతనంతో ఒకపూట తిని మరోపూట పస్తులు ఉంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. తమను విద్యుత్ సంస్థలో పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తిస్తారనే ఆశతో విరామం లేకుండా పని చేస్తున్నామని, గత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఎస్పీడిసిఎల్ కాంట్రాక్టు సిబ్బందిని పర్మినెంట్ చేశారు. వారితో పాటు తమలాగే పోల్ ఎక్కి పని చేసే కట్లను ఆర్టిజన్లలో గుర్తించారు. ఇదే రాష్ట్రంలో మరొక ఎన్పీడిసిఎల్‌లో పోల్ ఎక్కి పని చేస్తున్న తమను మాత్రం ఆర్టిజనులా గుర్తించలేదని వాపోయారు. ఒకే పని చేస్తున్న ఒకే కంపెనీలో ఒకలా మరో కంపెనీలో మరోలా గుర్తించడమ న్యాయమా అని వాపోయారు. తమ పరిస్థితి గమనించి తమను కూడా ఆర్టిజన్‌లా గుర్తించాలని కోరారు. ఈ సమస్యపై డిప్యూటీ సిఎం మాట్లాడుతూ మీ సమస్యకు సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ ప్రెసిడెంట్ తగరం రమేష్, వైస్ ప్రెసిడెంట్ నవీన్, తిరుపతిరావు, సురేష్, జ్వాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులపై దాడులు నిలిపేయాలి

## డిప్యూటీ సిఎంకు వినతి

*బోనకల్, జూన్ 16, (ప్రభాతవార్త)*

గత కొన్ని రోజులుగా జిల్లాలో గ్రామీణ వైద్యులపై టిఎస్ఎంసి చేస్తున్న దాడులు నిలిపేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. మండలంలోని తూటికుంట్ల గ్రామంలో పలు అభివృద్ధి పనుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంపిడబ్ల్యుఎ టిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోయినపల్లి శ్రీనివాసరావు, బొమ్మినేని కొండలరావులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో, తండాల్లో అత్యవసర సమయాల్లో



గ్రామీణ వైద్యులుగా ప్రథమ చికిత్స అందిస్తున్నామన్నారు. ఎన్నో ఏండ్లుగా గ్రామీణ వైద్యులుగా పని చేస్తూ నేడు ఒక్కసారిగా వైద్య సేవలు నిలిపేయాలని టిఎస్ ఎంసి హెచ్చరిస్తుండడం బాధాకరమన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వ ఏర్పాటులో ఆర్ఎంపి, పిఎంపిలకు శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇస్తామని మానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రభుత్వం రక్షణ కల్పించి గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని కోరారు. దాడులను తక్షణమే నిలిపి వేయాలని కోరారు. సమస్యలు కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ సిఎంకు అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బోనకల్ మండల అధ్యక్షులు యంగల గౌతమ్, కార్యదర్శులు బాలస్వామి, జిల్లా నాయకులు జెడి మూర్తి, గోపి, శ్రీనివాసరావు, హుస్సేన్, మరీదు కిశోర్, నాగేశ్వరరావు, ఖాసీం తదితరులు ఉన్నారు.

# ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

*నూతనకల్,16జూన్,(ప్రభాతవార్త):*

ఇటీవల జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుపొందిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని శాలిగౌరారంలోని వారి నివాసంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మండలంలో నెలకొని ఉన్న సమస్యలను వారికి వివరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు వసుల అశోక్ యాదవ్,నాయకులు పన్నాల మల్లారెడ్డి, జాంగీర్,సాయి,తదితరులు పాల్గొన్నారు.






మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## నేడు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం

*మధిరరూరల్, జూన్ 16, (ప్రభాతవార్త):*

విద్యుత్‌శాఖకు సంబంధించి వివిధరకాల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏడీఈ ఎం.అనురాధ తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలుంటే ప్రజావాణి కార్యక్రమం ద్వారా విన్నవించుకుంటే పరిష్కరిస్తామన్నారు. ప్రతి సోమవారం ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మధిర సబ్‌డివిజన్ పరిధిలోని మధిర టౌన్, రూరల్, ఎర్రుపాలెం, మాటూరు ఏఈ కార్యాలయాలతోపాటు మధిర సబ్‌డివిజన్ కార్యాలయం, మధిర ఎలక్ట్రీకల్ రెవెన్యూ కార్యాలయం నందు కూడా వినియోగదారులు తమ వినతిపత్రాలను అందజేయాలని సూచించారు.

## ప్రభుత్వ పథకాలకు ఈకేవైసీ తప్పనిసరి

*మధిరరూరల్, జూన్ 16, (ప్రభాతవార్త):*



అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఈకేవైసీ, సేఫ్టీ చెక్ తప్పనిసరిగా చేయించుకోవాలని మధిర హెచ్‌పీ గ్యాస్ ఏజన్సీ అధినేత దోనపాటి కల్యాణి సూచించారు. గ్యాస్ ఏజన్సీ మెకానిక్‌లు, డెలివరీ బాయ్స్ ప్రతి గ్రామంలో క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంలో ఈకేవైసీ చేయించుకోనేందుకు చాలామంది మిగిలి ఉన్నారని వారు కూడా చేయించుకోవాలని సూచించారు. ఇది పూర్తిగా ఉచితంగా చేస్తున్నామని, ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

*మధిరరూరల్, జూన్ 16, (ప్రభాతవార్త):*

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామసమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. రాయపట్నం గ్రామానికి చెందిన బలవంతపు సందీప్ తన ద్విచక్రవాహనంపై మధిర వైపు వెళ్తుండగా కలకోట గ్రామానికి చెందిన మహ్మద్ వలి ద్విచక్రవాహనంపై రాయపట్నం వైపు వస్తుండగా ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో సందీప్, మహ్మద్ వలికి తీవ్రగాయాలు కాగా వారిని ఆర్కేపౌండేషన్ సహకారంతో మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మారుతీ షోరూమ్ ఆధ్వర్యంలో కస్టమర్లకు అవగాహన



*మధిరరూరల్, జూన్ 16, (ప్రభాతవార్త):*

మధిరలోని సంతోష్ మారుతీ షోరూమ్ ఆధ్వర్యంలో ఆదివారం కస్టమర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతీ షోరూమ్ ఏజీఎం హమీద్ మాట్లాడుతూ షోరూమ్ సేల్స్, సర్వీస్ వారిచే కస్టమర్లకు సర్వీస్, ఇన్సూరెన్స్, వారంటీ గురించి అవగాహన కల్పించారు. అనంతరం కస్టమర్ లక్కీ డ్రా నిర్వహించారు. లక్కీడ్రా ద్వారా విజేతలైన కస్టమర్లకు సీపీఐ సీనియర్ నాయకుడు బెజవాడ రవిబాబు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ సేల్స్, సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోటారు యాక్టు చట్టాన్ని రద్దు చేయాలి :ఇఫ్టూ

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త16:
బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన మోటారు యాక్టు 2019 చట్టాన్ని



రద్దు చేయాలని ఇఫ్టూ అనుబంధం మోటారు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిమల్లిఖార్జునరావు,ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్‌లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం వారి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలోరాష్ట్రంలో దాదాపుగా అన్ని విభాగాలకు చెందిన మోటారు కార్మికులు 25లక్షలకు పైగా ఉంటారని,వీరు పూర్తిగా మోటారు వాహనలపైనే అధారపడి జీవిస్తుంటారన్నారు.వీరికి ప్రత్యేకమైన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,అనుకోకుండా జరిగే రోడ్డు ప్రమాదాల్లో డ్రైవర్‌ను బాధ్యులుగా చేస్తు 10 జైలు శిక్ష విధించటం సరైందికాదని,దీన్ని ఉపసంహరించుకోవాలని,కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు జూలై 21న ఇల్లందులో జరిగే మోటారు కార్మికులసదస్సును విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో నరేష్‌సారంగపాణి, కోమరయ్య,ఉప్పలయ్య ,వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రాజు, రవి,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతం



ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త16:
మున్సిపల్ కార్యాయలంలో ఖమ్మంకు చెందిన ఇండోకేర్ వైద్యశాల అధ్వర్యంలో ఆదివారం నిర్వహించి ఉతచి మెడికల్ క్యాంప్ విజయవంతమైంది.ఈ వైద్యశిబిరాన్ని మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు.అనంతరం అయన సైతం వైద్యపరీక్షలు చేయించుకున్నారు.ఈ వైద్యశిబిరంలో డాక్టర్ ఫయాజ్ ఎండీ పల్మానాలాజిస్ట్ పాల్గొన్నారు.వైద్యశిబిరానికి హజరైన వారికి ఉచితంగ వైద్యపరీక్షలు నిర్వహించి మందుల పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అధికారులు,సిబ్బంది,కౌన్సిలర్లు,వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అసిస్టెంట్ వీఆర్వో మృతి

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం కుర్నపల్లి అసిస్టెంట్ వీఆర్వో ఇర్ప నాగేశ్వరరావు (45) ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందారు. గత 25 సంవత్సరాలుగా నాగేశ్వరరావు ఏవీఆర్వో విధులు నిర్వహించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో నిర్వర్తించి అంకితభావంతో పనిచేసి గ్రామస్తులతో పాటు అధికారుల మన్ననలను పొందారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేయడం ఇతనికి శరాఘాతంగామారింది. వీఆర్వో వ్యవస్థ రద్దు పరిచిన దగ్గర నుంచి నేటి వరకు నాగేశ్వరరావుకు వేతనం నిలిచిపోయింది. దీంతో అతను మనోవేదనకు గురై అనారోగ్యం భారిన పడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కొంత కాలంక్రితం అనారోగ్యంకు గురైనప్పటికి వేతనం రాకపోవడంతో వైద్యం చేయించుకోలేక ఆరోగ్యం క్షీణించి ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచారు.

## బీసీ సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త16:
ఇల్లందు పట్టణ బీసీ సంఘం నూతన కమిటీని ఆదివారం పెన్షనర్స్ భవనంలో ఎన్నుకున్నారు.పట్టణ కమిటీ అధ్యక్షుడిగా గోచికొండ సత్యనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సింగు నాగేశ్వరరావు,ఉపాధ్యాక్షుడిలుగా కందకట్ల ప్రతాప్ కుమార్,సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శులుగా రాజేందర్,జీ సదానందం,కోశాదికారిగా వి. భాస్కర్,ఆర్గనైజింగ్ ఛీఫ్ సెక్రెటరీగా రాజేష్,ఆరగనైజింగ్ సెక్రటరీగా గుడివాడ నాగేశ్వరరావు,కార్యదర్శులుగా రంజిత్,ఉమామహేశ్వరరావు,కమిటీ సభ్యులుగా సత్యనారాయణ,సిహెచ్ సత్యనారాయణ,మాధవ్‌రావు,గద్దం రంజిత్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగ నూతన కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ,తనకు ఈ భాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలి :డీఎస్‌పీ



ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త16:
శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతవరణంలో బక్రీద్ వేడుకలు జరుపుకోవాలని డీఎస్‌పీ చంద్రభాను తెలిపారు.ఆదివారంఇల్లందు పోలీసు స్టేషన్‌లో సీఐ సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బిజెపినాయకులు,ఆర్ఎస్ఎస్,ముస్లీం మతపెద్దలతో చర్చించారు.పండుగ సందర్భంగ ఏలాంటిఇబ్బందికరమైన మేసేజ్‌లు వాట్స్‌యాప్‌ల్లోగాని,నేరుగాగాని పెట్టవద్దన్నారు.ఒకరి మతానికి సంబంధించిన పండుగలను,సంప్రదాయాలను ప్రతి ఒక్కరుగౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో ఏలా ప్రశాంతగ పండుగలు జరిగాయో అదే విధంగ ఈ ఏడాది కూడా జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలోముస్లీం పెద్దలు,బిజెపి నాయులు సంజీవ్‌రెడ్డి,మాధవ్,మహేష్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



దుమ్ముగూడెం ప్రభాతవార్త:
మండలంలోని చిన్న నల్లబెల్లి గ్రామంలో పూసం వారి ఇలవేల్పుల అయినటువంటి బాపనమ్మ గాలిదూలరాజు స్వామి జాతరలో పాల్గొన్న భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్ననల్లబెల్లి గ్రామంలో జరుగుతున్నటువంటి పూసం వారి ఇంటి ఇలవేల్పు జాతరలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ది దేవా, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ్మల్ల వెంకటేశ్వరరావు, బత్తుల సొంబయ్య, వాసిరెడ్డి సాంబశివరావు, కోళ్లపూడి వరుణ్, కాక రాజు, కుంజా అర్జున్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## బాటన్న ఆశయాలను కొనసాగిస్తాం



గుండాల, జూన్ 16 ప్రభాతవార్త :
సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు అమరుడు బాటన్న ఆశయాలను కొనసాగిస్తామని పార్టీ మండల కార్యదర్శి అర్రెం నరేష్ అన్నారు. మండల కేంద్రంలో బాటన్న స్థూపం వద్ద 11వ వర్ధంతిని పునస్కరించుకొని ఆదివారం నివాళ్ళు అర్పించారు. ఈసం రామయ్య ఆలియాస్ బాటన్న 30 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి ఉమ్మడి గుండాల మండలం, టేకులపల్లి, ఇల్లెందు ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీ ఇతర పేదప్రజల సమస్యలపై ప్రజలను సమీకరించి ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసాడని కొనియాడారు. బాటన్న 3 దఫాలుగా జడ్‌పిటిసిగా ఎన్నికై ఉమ్మడి గుండాల మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి పేదప్రజల తలలో నాలుకగా నిలిచాడన్నారు. విప్లవోద్యమంలో పనిచే స్తున్న ప్రతీ కార్యకర్త బాటన్న ఆశయసాధన కోసం కంకణబద్ధులై పనిచే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముక్తి సత్యం, గడ్డం లాల య్య, మాజీ ఎంపిపి ఈసం కృష్ణ, పై వెంకన్న, పర్షక రవి, పెండె కట్ల పెంటన్న, పాయం ఎల్లన్న, లాలు, నర్సయ్య, గోపాల్, నగేశ్ పాల్గొ న్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేత



గుండాల, జూన్ 16 ప్రభాతవార్త :
గుండాల మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ ఎంపిపి ముక్తి సత్యం పలు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు మణుగూరులోని ప్రజాభవన్‌లో అందజేసారు. ముత్తాపురం నుండి పెద్దతోగు గ్రామానికి బిటి రోడ్డు, కాచనపల్లిలో పోడుభూముల్లో ట్రెంచ్‌లు కొట్టడం నిలిపి వేయాలని, కొడవటంచ– కిన్నెరసాని వాగుపై బ్రిడ్జి నిర్మాణం, పోడుభూముల్లో 3 ఫేస్ కరెంట్ లైన్ మంజూరికై అనుమతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో పొర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి ముక్తి సత్యం మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పినపాక ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని ఎంఎల్ఏ సానుకూలంగా స్పందించి ఈ సమస్యల పరిష్కారం కొరకు కృషిచేస్తానని మామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో పెద్దతోగు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఈ నెల 18న అక్రమ ఇసుక వేలంపాట

గుండాల, జూన్ 16 ప్రభాతవార్త :
గుర్తు తెలియని వ్యక్తులు ముత్తాపురం గ్రామం కిన్నెరసాని వాగు సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక వేలంపాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఇమ్మానుయేల్ ఒక ప్రటనలో తెలిపారు. ఈ నెల 18న తహసీల్దార్ కార్యాలయంలో వేలంపాటలో అక్రమంగా నిల్వ ఉంచిన 150 ట్రిప్పులు, 450 క్యూబిక్‌మీటర్లు ఒక్కొక్క మీటర్‌కు 720 రూపాయల చొప్పున 3 లక్షల 9550 రూపాయ విలువచేసే ఇసుక కు ముందుగా 500 రూపాయలు చెల్లించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగలవారు సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పామాయిల్ తోట దగ్ధం



*దమ్మపేట, జూన్ 16 ప్రభాతవార్త:*
విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పామాయిల్ తోట దగ్ధమైన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. అర్బన్ కాలనీ గ్రామ శివారులో గల పామాయిల్ తోటలో ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధం కాగా తోటలో మొక్కలు, పైప్‌లైన్‌లు కాలిపోయాయి.

## ఉత్తరాఖండ్‌లో మెచ్చా జన్మదిన వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, జూన్ 16 ప్రభాతవార్త:*
స్థానిక మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను చార్‌ధమ్ యాత్రలో ఉన్న ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఉత్తరాఖండ్ రాష్ట్రం శ్రీనగర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీరామమూర్తి కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ క్రమంలో శ్రీనగర్‌లోని అనాధలకు, వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ హయాంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని మెచ్చా నియోజకవర్గంలో చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో భోగవల్లి రాంబాబు, జగదీశ్వరరాజు, గోపాలకృష్ణ, శీమకుర్తి శివప్రసాద్, దమ్మపేట, సత్తుపల్లి వాస్తవ్యులు పాల్గొన్నారు.

## ఆలపాటిని సన్మానించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, జూన్ 16 ప్రభాతవార్త:*
మండల సీనియర్ నాయకులు ఆలపాటి రామచంద్రప్రసాద్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం కలుసుకొని సన్మానించారు. మండలంలోని అల్లిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆలపాటి రామచంద్రప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ క్రమంలో ఆయనను కలుసుకొని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం

*అశ్వారావుపేట రూరల్, జూన్ 16 ప్రభాతవార్త:*
విద్యుత్ సమస్యల పరిష్కారం దిశగా విద్యుత్ ప్రజావాణీ కార్యక్రమాన్ని ప్రతీ సోమవారం నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ ఎడిఇ వెంకటేశ్వర్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి 1గంట వరకూ విద్యుత్ కార్యాలయాలలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించుకోగలరని అన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పంచాయతీ కార్మికులు




*దమ్మపేట/అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
దమ్మపేట, అశ్వారావుపేట మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు ఆదివారం నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణను కలుసుకొని పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేను పంచాయతీ కార్మికులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రతీ కార్మికుడికి ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అదే విధంగా కార్మికులకు సబ్బులు, గ్లౌజులు, బూట్లు, ఇతర వస్తువులతోకూడిన కిట్‌లను ఇవ్వాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా సంబంధిత పంచాయతీరాజ్ శాఖ మంత్రితో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట, అశ్వారావుపేట మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## పేటలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా పుట్టిన రోజు వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, జూన్ 16 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి రవి, చిప్పనపల్లి బజారయ్య, గుడవర్తి వెంకటేశ్వరావు, సూరి, నక్కా రాంబాబు, సోమిని రమేష్, చరణ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ సమస్య పరిష్కారానికి కృషి - ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



దమ్మపేట, జూన్ 16 ప్రభాతవార్త:
నియోజకవర్గ పరిధిలోని ప్రతీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని నాచారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరును ఆదివారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. నాచారంలో ఎమ్మెల్యే పర్యటించిన క్రమంలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని గ్రామస్థులు ఎమ్మెల్యే జారె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన బోరు మంజూరి చేయించి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో జారె మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తనకు తెలపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## దారా రమేష్ విజయం పట్ల హర్షం



*దమ్మపేట రూరల్ ,జూన్ 16 ప్రభాతవార్త :*
జిల్లా ఆర్యవైశ్య ఎన్నికలలో ఆర్యవైశ్య సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షులుగా దారా రమేష్ ఎన్నిక కావడం పట్ల రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కౌన్సిల్ సభ్యులు దారా యుగంధర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన దారా రమేష్ కు పూలమాలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. భాణా సంచా కాల్చి పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన జిల్లా ఆర్యవైశ్య ఎన్నికలలో విజయం సాధించడం సంతోషకరమన్నారు. జిల్లాలో మొత్తం 314 ఆర్యవైశ్య ఓటర్లుకు గాను తన సమీప ప్రత్యర్థిపై 160 ఓట్లను సాధించి 20 ఓట్ల మెజారిటీతో గెలుపును కైవసం చేసుకున్నట్లు దారా తెలిపారు. దమ్మపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రరావు, దొడ్డా వినోద్, కక్కిరాల శివకృష్ణ, తదితరులు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

## గోవధ నిషేధం ఉల్లంఘించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి



*దమ్మపేట,ఏజెన్సీ,జూన్,16,ప్రభాతవార్త*
;తెలంగాణ ఉన్నత న్యాయస్థానం గోవధపై ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు పూచి ప్రసాద్ బిజెపి నాయకులతో కలిసి దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కిషోర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షుడు పూచి ప్రసాద్ మాట్లాడుతూ గోవధను దేశమంతటా నిషేదించాలని, గోవధ నిషేధంపై తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన అదేశాలను అమలు చేయలని పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం ఇవ్వటం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పసుపులేటి నాగరాజు, సెక్రెటరి దొడ్డ ప్రసాద్, సున్నం మేరీ, విశ్వేశ్వరావు, దారా నాగేశ్వరావు, కొప్పుల వెంకట్, వాసం పోలయ్య, పల్లపు వెంకట్,, చిలకా నర్సింహారావు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కార్యాలయంలో ప్రజావాణి

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*
విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించే లక్ష్యంతో టీజీఎన్‌పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు దుమ్ముగూడెం సెక్షన్ ఆఫీస్ నందు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కావున విద్యుత్ వినియోగదారులందరూ ఈ కార్యక్రమానికి హాజరై తమ ఫిర్యాదులను పరిష్కరించాలని కోరారు..

వార్త





ప్రభాతవార్త, భద్రాచలం : నడిరోడ్డుపై రక్తపు మరకలు ...! అటుగా వెళుతున్న నూతన కలెక్టర్ ...! సడన్‌గా కారుకు బ్రేకులు ...! కారు డోరు తీసి కలెక్టర్ అడుగులు ...! అందరికి ఆశ్చర్యం ...! కలెక్టర్ కారు దిగి ఎక్కడికి వెళ్తున్నారు ...! ఆలోచించే లోగానే రక్తపు మరకలు వైపు నూతన కలెక్టర్ పయనం ...! ఆఖరి శ్వాసతో అల్లాడుతున్న క్షతగాత్రులు ...! క్షణం ఆలస్యం చేయలేదు కలెక్టర్ ...! రక్తపు మరకలతో భయంకరంగా మారిన ఆ రహదారులను వీక్షించి భయోంధనులకు గురి కాలేదు ...! తానే స్వయంగా రంగంలోకి దిగి ... ప్రమాద బాధితులను హుటాహుటిన ప్రాథమిక చికిత్సకు తరలించారు ...! జిల్లాలో తొలిరోజు అడుగుపెట్టిన కలెక్టర్ తన మానవత్వాన్ని చూపించారు ...! అవసరమైనప్పుడే అండగా ఉండాలని, అదే కలెక్టర్ బాధ్యతానే గిరిజన జిల్లాకు చాటిచెప్పారు ...! ఏమిటా సంఘటన ...? నూతన కలెక్టర్ మానవత్వం ...? తెలుసుకోవాలంటే ప్రభాతవార్త అందిస్తున్న ఈ ప్రత్యేక మానవీయ కథనం చదవాల్సిందే...

-నూతన కలెక్టర్ కనికరం ఇది
-క్షతగాత్రులకు అండగా ...
-బాధ్యతలు తీసుకున్న కొద్ది గంటలకే
-కలెక్టర్ మానవత్వంపై ప్రశంసల జల్లు



# ఆపద్బాంధవుడు

-మానవత్వం పరిమళించిన వేళ ...!

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో నూతన కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం భద్రాద్రి రాముని సందర్శన కోసం భద్రాచలం వచ్చారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారిని మనసారా దర్శించుకున్నారు. ఐటిడిఏ ఇంచార్జ్ పీవోగా కూడా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ప్రత్యేక కాన్వాయ్‌లో కొత్తగూడెం బయలుదేరగా ... బూర్గంపహాడ్ సారపాక క్రాస్ రోడ్డుకు చేరుకోగానే అక్కడ ఓ రోడ్డు ప్రమాదం సంబవించగా ఆ సంఘటన కలెక్టర్ కంటపడింది. ఆటో ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్న ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరికి, ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. సంఘటన జరిగిన



నడి రోడ్డుపై తీవ్ర రక్తస్రావమై భయంకరమైన పరిస్థితులు నెలకొన్నాయి. అయితే కలెక్టర్ వెంటనే ... సంఘటన స్థలానికి చేరుకుని ఆయనే స్వయంగా క్షతగాత్రులను లేపి, ఎత్తుకుని ప్రత్యేక వాహనంలో ఎక్కించి యుద్ధ ప్రాదిపదికన ఆసుపత్రికి తరలించారు. కలెక్టర్ సకాలంలో స్పందించడంతో క్షతగాత్రులకు పెను ప్రమాదం తొలగింది. కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొద్ది గంటలకే జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో కలెక్టర్ చూపిన చొరవ, బాధ్యత, మానవత్వం పలువురిని ఆకట్టుకుంది.

భలే కలెక్టర్ భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు వచ్చారా అంటూ ... సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది.



## ఇంచార్జ్ పీవోగా బాధ్యతలు చేపట్టిన నూతన కలెక్టర్ జితీష్ వీ.పాటిల్

భద్రాచలం, ప్రభాతవార్త :

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారిగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితీష్ వీ.పాటిల్ ఆదివారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. 2016 ఐఏఎస్‌ఫ బ్యాచ్‌కు చెందిన నేను సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఆయన అర్బన్ ప్లానింగ్‌లో మాస్టర్ డిగ్రీ పొందారు. పూణె ముంబైలో ప్రైవేటు కంపెనీలో కొంతకాలం పాటు పనిచేయగా, తొలిసారి సంగారెడ్డి ట్రైనీ కలెక్టర్‌గా విధులు నిర్వహించి అనంతరం ఏడాది పాటు నిజమాబాద్ మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహించారు. 2021 సెప్టెంబర్ 3వ తేదీన కామారెడ్డి జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఐటిడిఏ ఆవరణంకు చేరుకున్న జితేష్ వి.పాటిల్‌కు ఆర్డీవో దామోదర్‌రావు, ఐటిడిఏ యూనిట్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ .. గ్రామాలలోని ఆదివాసీ గిరిజనులకు నా యొక్క సేవలను తప్పనిసరిగా అందిస్తానని, ఏజెన్సీ ఏరియాలలో గిరిజనుల కోసం సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరి సహకారంతో నా యొక్క విధులు



సమర్థవంతంగా నిర్వహించి గిరిజనుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు. ఐటిడిఏ కార్యాలయంలో పనిచేస్తున్న యూనిట్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల చాలా బాధ్యతగా నిర్వహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆర్డీవో దామోదర్‌రావు, యూనిట్ అధికారులు, సిబ్బంది చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, డీఆర్‌డీవో విద్యాచందన, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఎస్‌వో సురేష్‌బాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీటీఆర్‌వో ఎఫ్ఆర్



శ్రీనివాస్, ఏటిడివో నర్సింగ్‌రావు, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, జేడీఎం హరికృష్ణ, టీ.ఏ.శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్య సేవలో నూతన జిల్లా కలెక్టర్

భద్రాచలంకల్చురల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు నూతన కలెక్టర్‌గా బదిలీపై వచ్చిన జితేష్ వి.పాటిల్ ఆదివారం దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న కలెక్టర్‌కు దేవస్థాన కార్యనిర్వహణా ధికారి ఎల్.రమాదేవి, అధికారులు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో మేళతాళాల నడుమ ఘనస్వాగతం పలికారు. కలెక్టర్ ముందు గా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని కలెక్టర్‌కు వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణం లోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో కలెక్టర్‌ను, దేవస్థాన కార్యనిర్వహ ణాధికారి రమాదేవి శాలువాతో సన్మానించారు. శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడూ ప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు.

వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# టియుడబ్ల్యుజె రాష్ట్ర మహాసభలకు ఆహ్వాన కమిటి ఎన్నిక

అధ్యక్షులుగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్

ప్రధాన కార్యదర్శిగా వనం ,కోశాధికారిగా ఏనుగు

సలహాదారుడిగా కె రాంనారాయణ

ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి









ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల19.20వ తేదిల్లో రెండు రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా జరగనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యుజె-ఐజెయు) రాష్ట్ర మూడవ మహాసభలకు ఆహ్వాన కమిటిని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు,సామాజికవేత్త కూరపాటి ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కోశాధికారిగా టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు,సలహాదారుడిగా టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంనారాయణలతో పాటు జిల్లాకు చెందిన టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా,రాష్ట్ర నాయకులు,ప్రముఖ జర్నలిస్టులు, ట్రేడ్ యూనియన్ నేతలు మొత్తం 150మంది తో ఈ కమిటిని ఎన్నుకున్నారు ఈ కమిటీలో టియుడబ్ల్యుజె జిల్లా నాయకులు కే రవింద్ర శేషు,నర్వనేని వెంకట్రావ్,మాటేటి వేణు గోపాల్, నల్లజాల వెంకట్రావ్,సామినేని మురారీ, మైసపాపారావు, ఖదీర్, ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు,మామిడాల భూపాల్, గోగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్, మైనోద్దిన్, నామపురుషోత్తం, శివానంద, జనార్దనాచారి, కె.వి, చెరుకుపల్లి శ్రీనివాస్, ఏలూరి వేణుగోపాల్ రావు, కళ్యాణ్, అలస్యం అప్పారావు, జకీర్, కమటం శ్రీనివాస్, జిల్లా, నగర కమిటి సభ్యులు, ఎలక్ట్రానిక్ మీడియా, వీడియో జర్నలిస్ట్ యూనియన్ ,ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నేతలు,పలు ట్రేడ్ యూనియన్ నేతలు తదితరులు ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర మహాసభలకు రెండు పర్యాయాలు అతిధ్యం ఇచ్చిన ఖమ్మం జిల్లా,తెలంగాణ ఏర్పాటు తరువాత తొలిసారిగా రాష్ట్ర మూడవ మహాసభకు మరోసారిఅతిధ్యం ఇవ్వబోతుంది. రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావుతోపాటు మీడియా అకాడమి చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి,ఎంపిలు రేణుకచౌదరి, రామసహాయం రఘురాంరెడ్డి,వద్దిరాజు రవిచంద్ర,డాక్టర్ పార్ధసారధి రెడ్డి,మాజీ ఎంపి నామ నాగేశ్వర్ రావు,ఎమ్మెల్సీతాతామధు,జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజు,నగర మేయర్ పునుకొల్లు నిరజ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, తానా మాజీ అధ్యక్షులు జయశేఖత్ తాళ్ళూరి ,ఐజెయు నాయకులు బల్విందర్ సింగ్ జమ్ము, ఎస్ ఎన్ సిన్హా, దేవులపల్లి అమర్, ఎం ఏ మాజీద్, వై నరేందర్ రెడ్డి, డి సోమసుందర్, కల్లూరి సత్యనారాయణ, అలపాటి సురేశ్ కుమార్, నగునూరి శేఖర్,కె విరాహత్ అలీ తదితర నాయకులు పాల్గొంటారు.

### 8 సబ్ కమిటీల ఏర్పాటు

రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం పలువురు సీనియర్ జర్నలిస్టులతో 8 కమిటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా టియు డబ్ల్యుజె (ఐజెయు) అధ్యక్ష ,కార్యదర్శులు వనం వెంకటేశ్వర్ల,ఏనుగు వెంకటేశ్వర్ రావు తెలిపారు.వాటి వివరాలు ఇలా ఉన్నాయి.

ఫుడ్ కమిటీ కన్వీనర్ గా సామినేని మురారీ,వసతుల కమిటీ కన్వీనర్‌గా మాటేటి వేణుగోపాల్, ప్రోటోకాల్ కమిటి కన్వీనర్‌గా నర్వనేని వెంకట్రావ్, ఫైనాన్షియల్ కమిటి కన్వీనర్ గా ఏనుగు వెంకటేశ్వర్‌రావు, కో కన్వీనర్లుగా వనం వెంకటేశ్వర్లు, మాటేటి వేణుగోపాల్, ఖదీర్, ప్రచార కమిటి కన్వీనర్ గా మైసపాపారావు, మెమోంటోస్ అండ్ గిఫ్ట్ కమిటి కన్వీనర్ గా నల్లజాల వెంకట్రావ్, మీడియా కమిటి కన్వీనర్ గా మోహినోద్దిన్ ,కో కన్వీనర్ గా నామ పురుషోత్తం, రవాణ కమిటి కన్వీనర్ గా చెరుకు పల్లి శ్రీనివాస్ నియమితులయ్యారు. ప్రతి కమిటీలో అయిదుగురు నుంచి 8మంది సభ్యులు ఉన్నారు.

ఆయా కమిటీలు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు క్రషి చేస్తున్నాయి. జిల్లాకు విచ్చేసే ప్రతినిధులకు ఏలాంటి లోటుపాట్లు లేకుండా చక్కని అతిధ్యం ఇచ్చేం దుకు కమిటీలు చురుకుగా పనిచేస్తున్నాయి.



# మారుమూల ప్రాంత గిరిజనుల సేవల్లో తరించడం నా అదృష్టం

-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, ప్రభాతవార్త :

ఐటిడిఏ యూనిట్ అధికారులు, సిబ్బంది ఆదివాసీ యూనియన్ నాయకుల సహకారంతో మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజనులకు నా చేతనైనంత వరకు సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధి కొరకు కృషి చేశానని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా పేర్కొన్నారు. శనివారం రాత్రి ఐటిడిఏ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ ఉత్తర్వులు రాగానే యూనిట్ అధికారులు, సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ .. ఐటిడిఏ పీవోగా బాధ్యతలు చేపట్టి 11 నెలలు గిరిజనుల కోసం సేవ చేసే భాగ్యం తనకు కలిగిందని, నా శక్తి మేర గిరిజనుల సంక్షేమం కొరకు ముఖ్యంగా విద్య, వైద్యం, గిరిజన కుటుంబాలకు, గిరిజన గ్రామాలలో విద్యుత్‌సౌకర్యం, అటవీ హక్కు చట్టం పట్టాలు, ట్రైకార్ రుణాలు, గిరిజన రైతులకు కరెంటు మోటార్ సౌకర్యం కల్పించడం, అర్హులైన ప్రతి గిరిజనులకు ఐటిడిఏ ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పై చదువులు చదవడానికి విద్యార్థుల కొరకు ఆర్థిక సహాయం అందించడానికి విశేషంగా కృషి చేశానని అన్నారు. అలాగే గోదావరి వరదల సమయంలో వరద తాకిడికి గురయ్యే ప్రజలకు పునరావాసం కేంద్రాలు ఏర్పాటు, నా హయాంలోనే ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న పాలకవర్గ సమావేశం, ఎమ్మెల్యే ఎన్నికలు, ఎంపీ ఎన్నికలు చాలా పకడ్బందీగా నిర్వహించానని అన్నారు.



ముఖ్యంగా గిరిజన విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశానని అన్నారు. జిల్లా కలెక్టర్‌గా వెళ్ళిణ గిరిజన సంక్షేమానికి ఏ మాత్రం లోటు రానివ్వనని అన్నారు. ఈ 11 నెలల కాలం ఇంత సులభంగా గడిచిపోతుందని నేను అనుకోవడం లేదని గిరిజన సంక్షేమం కొరకు చేయాల్సిన పనులు ఇంకా మిగిలి ఉన్నాయని, తప్పనిసరిగా ఏదో ఒక రోజు వస్తానని అన్నారు. నా యొక్క విధులు సక్రమంగా నిర్వహించడానికి నాకు సహకరించిన యూనిట్ అధికారులకు, సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞ తలు తెలుపుతున్నానని అన్నారు. అనంతరం ఐటిడిఏ యూనిట్ అధికారులు ప్రతీక్‌జైన్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్‌వో సురేష్‌బాబు, డీటీఆర్‌వో ఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏడీఎంహెచ్‌వో భాస్కర్, ఆర్‌సీవో గురుకులం వెంకటేశ్వరరాజు, ఏసీఎం వో రమణయ్య, ఏటిడివో నరసింహారావు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త:

త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని పవిత్రంగా జరుపుకుంటారు.ఈ వేడుకను ముస్లీం సోదరులు సోమవారం నాడు జరుపుకోనున్నారు.జిల్లా వ్యాప్తంగా బక్రీద్ వేడుకల సందర్భంగా మసీద్‌లను ముస్తాబు చేశారు. ఈ పండుగను ఈదుల్-అజ్‌హా అని కూడ అంటారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం జిల్‌హజ్ మాసం 10వ రోజున పొట్టేల్ ఖుర్బాని చేయడం ముస్లీంల సంప్రదాయం.జిల్లాలో శనివారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకునేందుకు ముస్లీం సోదరులు సిద్ధమయ్యారు. గత 5వేల సంవత్సరాల క్రితం ఇరాక్ ప్రాంతాన్ని పరిపాలిస్తున్న నమ్రూద్ రాజ్యంలో దైవ సన్నివేశాన్ని ప్రచారం చేస్తుండగా హజ్రత్ ఇబ్రహీం రాజ్య బహిష్కరణకు గురయ్యాడు. దీంతో ఆయన దేశ దిమ్మరిగా మారి ప్రజలకు న్యాయం, ధర్మ సూత్రాలను బోధిస్తూ జీవించాడు. ఆ క్రమంలో మూఢనమ్మకాలు, అజ్ఞాన ఆచారాలను సంస్కరిస్తూ దేవుని ఏకత్వాన్ని వివరిస్తూ, పలువురిని ఆకట్టుకున్నాడు. అప్పుడు అల్లా ఆయనకు పరీక్ష పెట్టాడు.భార్యకు చాల కాలం తరువాత పుట్టిన కుమారుడు ఇస్మాయిల్ ను ఎడారిలో వదిలి రావాలని హజ్రత్ ఇబ్రహీంను ఆదేశించాడు. దీనికి దైవ ఆదేశాలను ఆయన శిరసావహించాడు. వారిద్దరిని ఎడారిలో వదిలేశాడు. ఆ తర్వాత కుటుంబ ంతో కలుసుకున్నాడు. ఈ క్రమంలో అల్లా ఇస్మాయి ల్‌ను బలి ఇవ్వాలని కల కన్నాడు.దైవాజ్ఞ పాలన అమలు చేయడం కోసం ఇస్మాయిల్ బలి ఇవ్వాడానికి సిద్ధం కాగా అల్లా ఇస్మాయిల్ స్థానంలో ఒక పొట్టేల్‌ను పంపించాడు. దీంతో ఇబ్రహీం పొట్టేలును బలి ఇచ్చి అల్లా ఆదేశాలను అమలు చేశాడు.అప్పటి నుంచి ఇప్పటి వరకు పొట్టేలును బలి ఇస్తూ బక్రిద్‌ను జరుపుకుంటున్నారు.బక్రిద్ పండుగ రోజున మక్కాలో నమాజ్ చేయడం ముస్లీంలు పవిత్రంగా భావిస్తారు.హజ్‌కు వెళ్ళలేని వారు బక్రిద్ రోజున తప్పనిసరి పొట్టేలును బలి ఇస్తారు. అప్పు లేకుండా కుటుంబ అవసరాలకు సరిపడ డబ్బు సంపాదించే వారే ఈ బలి ఇస్తారు.

అప్పు చేసి కొనుగోలు చేసి పొట్టేలు ఖుర్బాని చేయడం నిషిద్ధం.సంపన్నుల కుటుంబంలో ఎంత మంది సభ్యులుంటారో అన్ని పొట్టేల్లు బలి ఇస్తారు. వాటి మాంసాన్ని 3భాగాలు చేసి ఒక భాగం తమ కుటుంబం కోసం, రెండవ భాగం ఇరుగు పొరుగు వారితో బంధుమిత్రుల కోసం, 3వ భాగం పేదలు,ఫకీర్‌ల కోసం దానం చేస్తారు. ఈద్గాలో ముస్లీం సోదరులు బక్రీద్ రోజున సామూహిక ప్రార్థనలో పాల్గొని అనంతరం ఖుర్బాని ఇచ్చి మాంసంతో చేసిన వంటాకాలను ఆరాగిస్తారు. ముస్లీం సోదరులు శుభాకాంక్షలు,అలింగనం చేసుకుంటారు. బక్రీద్ వేడుకలతో పొట్టేలు,మేకలకు గిరాకీ పెరిగింది.



నేడు బక్రీద్ పర్వదినం




# ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి బియ్యం నిత్యావసరాలు వితరణ

*అశ్వాపురం,జూన్16,ప్రభాతవార్త.*



మణుగూరు సింగరేణి సెక్యూరిటీ విభాగం ఉద్యోగి బండారి జయరాజు తండ్రి వీరస్వామి జ్ఞాపకార్ధం మండలంలోని ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి ఆదివారం 50కిలోల బియ్యం నిత్యావసరాలు వృద్ధులకు పాలు పండ్లు అందజేసి తన ఔదార్యాని చాటుకున్నాడు.ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టీయూసీ)మణుగూరు ఏరియా ప్రధానకార్యదర్శి సామాజిక కార్యకర్త గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ జయరాజు ఇంట్లో శుభకార్యాలు జరుపుకున్నప్పుడు ఏదో ఒక సామాజిక సేవా కార్యక్రమం నిర్వహిస్తూ వృద్దులకు అనాధ విద్యార్థులకు ఎంతగానో ఆదుకుంటున్న వారి కుటుంబసభ్యులను అభినందించారు.30మంది వృద్దులను చేరదీసి వారికి సకల సపర్యలు చేస్తున్న ఆశ్రమ నిర్వాహకురాలు షెహనాజ్ బేగం మహరాజ్‌ను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జయరాజు కుటుంబసభ్యులు జ్యోతి తనూజ మైధిలి సింగరేణి సేవా సమితి ఎస్ డి నాసర్ పాషా భరోసా సొసైటీ వెల్ఫేర్ సభ్యులు ఎండి అమీనుద్దీన్ సీహెచ్ వెంకటేశ్వరరావు ఇ అశోక్‌కుమార్ ఆశ్రమ నిర్వాహకులు ఎస్కే మెహరాజ్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరధ పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు చేపట్టాలి

*అశ్వాపురం,జూన్16,ప్రభాతవార్త.*



అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో గత వారంరోజులుగా మిషన్ భగీరధ పైప్‌లైన్ లీకవుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని సమీప గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.దీంతో రోడ్డు వెంట బురదమయం కావడంతోపాటు తాగునీరు కలుషితమవుతుందని పంచాయతీ సిబ్బంది అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

# ఆదివాసీ జేఏసీ అడ్‌హక్ కమిటీ ఎన్నిక

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 :*



మణుగూరు మండల ఆదివాసీ జేఏసీ అడ్‌హక్ కమిటీని ఎన్నుకు న్నారు. ఆదివారం తోగ్గూడెం గ్రామం లోని సమ్మక్క-సారలమ్మ గుడి ప్రాంగణంలో ఆదివాసీ సంఘాల సమావేశం నిర్వహించి పలురకాల సమస్యలపై చర్చించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా సోడే రవికుమార్, ఉపాధ్యక్షులు ఇర్పా రవికుమార్, గనెబోయిన ముత్మయ్య, పూనెం రమేష్, ప్రధాన కార్యదర్శిగా వాగబోయిన శ్రీను, సహాయకార్యదర్శిగా పాయం నాగరాజు, కారం నర్సింహారావు, కార్యదర్శిగా పూనెం నాగరాజు, కోశాధికారిగా జోగా సురేంద్రప్రసాద్, సభ్యులుగా బండారు కృష్ణ, కోంద్రు ప్రశాంత్, ఏనిక విజయకుమారి, వాడే సీతారాములు, మహిళా కార్యదర్శిగా పాయం తిరుపతమ్మ, ప్రచార కార్యదర్శిగా వజ్జా జ్యోతీబసు, గౌరవసలహాదారులుగా కుర్సం నాగేశ్వరరావు, చీమల సత్యం, కొమరం అనిల్, ఊకే ముద్దరాజు, కనితి రాంబాబు, సోడేవెంకటేశ్వర్లులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# త్యాగాల పండుగ బక్రీద్

**- ముస్లిం సోదరుల రెండో అతిపెద్ద పండుగ**

**- నేడు బక్రీద్ పర్వదినం జరుపుకోనున్న ముస్లిం సోదరులు**

**బక్రీద్ అంటే ముస్లిములు మేకలనూ,గొర్రెలనూ,పశువులను బలిచ్చి,బిర్యానీలు వండుకు తినే పండుగన్నది చాలా మంది ముస్లిమేతరుల భావన ! నిజానికి బక్రీద్ పండుగ అసలు పేరు ఈదుల్-అద్ హా అంటే- త్యాగాల పండుగ అని దీని అర్థం**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ముస్లింలు భక్తి శ్రద్ధలు,ఆనందోత్సాహాలతో జరుపుకునే ముఖ్యమైన పండుగ బక్రీద్.తనను తాను అర్పించుకునేంత త్యాగానికి ప్రతీక.ఇష్టమైనవి త్యాగం చేసి అల్లాహ్‌ను ప్రసన్నం చేసుకునే పండుగ ఇది.త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పర్వదినం నిలుస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో బక్రీద్‌ను నిర్వహించుకుంటారు.వారి ముఖ్యమైన రెండో అతిపెద్ద పండుగ బక్రీద్,బక్రీద్‌కు మరో పేరు ఈదుల్-అజ్ హా.అనికూడా అంటారు.దైవం నిర్ణయించిన పరీక్షలో కన్నకొడుకు ప్రాణాలను బలి ఇచ్చేందుకు సిద్ధపడిన మహానీయుడు,త్యాగానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో బక్రీద్ జరుపుకుంటారు .ప్రపంచవ్యాప్తంగా ఉద్భవించి ఉన్న ప్రవక్తలలో ఒకరైన ఇబ్రహీం అలైసలాం ప్రవక్త అల్లాహ్‌పై ఉన్న భక్తిని చాటినందుకు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ బక్రీద్‌ను అందరూ జరుపుకుంటారు.ఇస్లాం క్యాలెండర్ ప్రకారం చివరినెల జిల్ హిజ్జనెల పదవరోజు అంటే ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం జూన్ 29వ తేదీన సోమవారం ముస్లిం సోదరులందరూ బక్రీద్ పండుగను జరుపుకోనున్నారు.నిబద్ధత విదేయత అనే పధాలకు అర్థమే కరువు అవుతున్న నేటి సమాజంలో ప్రజలకు చరిత్రలో వాటి విషిష్టతను తెలియ జెప్పే సందర్భాలు కోకొల్లాలుగా కనిపిస్తాయి.వీటిలో అత్యంత అరుదైన వాటిలో ఒకటైన ఈద్-ఉల్-అజ్ హా గా పిలిచే బక్రీద్ పండుగా కూడా ఉంటుంది.ముఖ్యంగా ముస్లింల చరిత్రలో హద్దులేని త్యాగనిరతికి నిర్వచనీయమైన దైవారాధనకు మారురూపంగా నిలిచే ఓ అరుధైన ఘటనను నేటి తరానికి గుర్తు చేయ్యాలంటే బక్రీద్ పండుగ సందర్భం తెలుసుకొని తీరాల్సిందే.ఈ ఘటణ గొప్పతనం తెలిస్తే ఈ నాటి సమాజంలో మనం ఎదుర్కొంటున్న ఎన్నో రుగ్మతులకు సమాదానం కూడా ఇట్టే దొరకుతుందనడం అతిశయోక్తి కాదు.

**బక్రీద్ పండగ చరిత్ర**

ముస్లింలకు దిశా నిర్ధేశం చేసేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హ్రజత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగా బక్రీద్ ఇసా్లం క్యాలెండర్ ప్రకారం 12వ నెల 'జిల్‌హిజ్జ'లోని పదో తేదీన రోజున ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.ఆధునిక సమాజంలో పేరుక పోతున్న రుగ్మతుల నుంచి జనవాళిని జాగృత పరుస్తూ సంన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ భూమండలాన్ని 8 వేల మంది ప్రవక్తలను పంపినట్లు ముస్లింల ఆరాధ్య గ్రంధం దివ్య ఖురాన్ చెబుతుంది.వారిలో ఒకరు ప్రవక్త హ్రజత్ ఇబ్రహీం అల్లాహ్ పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం గడపాలని మానవాళికి బోదిస్తున్న ప్రవక్తల్లోని విశ్వాసాన్ని కూడా గ్రహించే అల్లాహ్ అనేక పరీక్షలతో పరీక్షించేవారు.ఈ క్రమంలో ప్రవక్త ఇబ్రహీం అనేక పరీక్షలతో తన విశ్వాసాన్ని నిరూపించి నట్లు పవిత్ర ఖురాన్ పేర్కొంది.

**చరిత్రలో అరుదైన త్యాగం**

తన ప్రవక్తలను అల్లాహ్ వివిధ సందర్భాలలో భిన్నరూపాల్లో పరిక్షించే వాడు ఇదే క్రమంలో ప్రవక్త హ్రజత్ ఇబ్రహీం అయన భార్య హజరాలకు వారి వృద్యాపంలో సంతాన ప్రాప్తి కల్గింది.లేక లేక జన్మించిన కుమారుడు ఇస్మాయిల్‌నువృద్ధ దంపతులు అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తరుణంలో ఒక రోజు రాత్రి ఇబ్రహీం తమకుమారుడు ఇస్మాయిల్‌ను అల్లాహ్ పేర బలిదానం చేస్తున్నట్లు కలగంటారు.దీంతో అల్లాహ్ తనకుమారుడిని బలిదానం కోరుకుంటున్నారని గ్రహించిన ఇబ్రహీం తన కమారుడు ఇస్మాయిల్‌ను బలిదానం(ఖుర్బానీ) ఇచ్చేందుకు సిద్ధ పడుతాడు.తండ్రి అంతరంగాన్ని గమనించిన కుమారుడు ఇస్మాయిల్ కూడా అల్లాహ్ మార్గంలో బలయ్యేందుకు సిద్ధ పడతాడు. బిలిచ్చే సమయంలో పుత్రవాత్సల్యం అడ్డువస్తే,తనను బలి ఇవ్వకుండా తనతండ్రి వెనకడుగు వేస్తే,అల్లాహ్ దృష్టిలో విశ్వాసఘాత కుడిగా నిలువకుండా,కళ్లకు గంతలతో తనను బలి ఇవ్వమంటు తండ్రికి సూచిస్తారు.ఆ మేరకు అల్లాహ్ నామస్మరణతో తన కుమారుడిని బలి ఇచ్చేందుకు గొంతుపై కత్తిపెట్టిన క్షణంలో త్యాగ నిరతికి మెచ్చిన అల్లాహ్ ఆఖరు క్షణంలో అల్లాహ్ ఇస్మాయిల్‌ను తప్పించి అదే స్థానంలో ఒక దుంబా(పొట్టేలు)ను ప్రత్యక్షం చేస్తారు.దీంతో పొట్టేలు గొంతు తెగి అల్లాహ్ మార్గంలో అది ఖుర్బాన్ అవుతుంది.ఇబ్రహీం త్యాగానిరతిని మెచ్చిన అల్లాహ్ ఆరోజు నుంచి ఈదుల్-అజ్ హా (బక్రీద్) పండుగ రోజు జంతుబలి ఇవ్వాలని,ఈ విధానాన్ని ప్రళయం వరకు కొనసాగించాలని నిర్దేశించినట్లు ఇస్లాం చెబుతుంది.ముస్లింలు భక్తి శ్రద్ధలు,ఆనందోత్సాహాలతో చేసుకునే ముఖ్యమైన పండుగ బక్రీద్.తనను తాను అర్పించుకునేంత త్యాగానికి ప్రతీక.ఇష్టమైనవి త్యాగం చేసి అల్లాహ్‌ను ప్రసన్నం చేసుకునే పండుగ ఇది.

# వృద్ధాశ్రమంలో నిత్యావసరాల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న జయరాజు ఆదివారం తన తండ్రి బండారి వీరస్వామి జ్ఞాపకార్థం అశ్వాపురం ఆరీఫాఅండ్‌రోష్నీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు 50కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మణుగూరు ఏరియా సెక్రెటరీ సిల్వేరు గట్టయ్యయాదవ్, ఎస్డీ.నాసర్‌పాష, ఎండీ.అమీనుద్దీన్, సీహెచ్.వెంకటేశ్వరరావు, అశోక్‌కుమార్, మెహరాజ్, భద్రయ్య, జ్యోతి, తనూజ, మైథిలీ తదితరులు పాల్గొన్నారు.

# పోడు సమస్యను పరిష్కరించాలి

**- ఎమ్మెల్యే పాయంను కలిసిన బీజీకొత్తూరు రైతులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 :*




పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో అశ్వాపురం మండలం బీజీకొత్తూరు పోడు రైతులు కలిసి పోడుభూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోడు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# త్రీఫేజ్ కరెంటు ఏర్పాటుచేయాలి

**- ఎమ్మెల్యే పాయంను కలిసిన పోడు రైతులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుండాల ఎంపీపీ ఆధ్వర్యంలో ముత్తారం గ్రామ పోడురైతులు ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి త్రీఫేజ్ కరెంటు ఏర్పాటు, సీసీరోడ్లు నిర్మించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

# పీఏసీఎస్‌కు చెందిన ట్రాక్టర్ వేలంపాట

*చర్ల, ప్రభాతవార్త :*

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చర్లకు చెందిన 2012వ సంవత్సరం మోడల్‌కు చెందిన ట్రాక్టర్ ఎయిచెర్, శక్తిమాన్ రొటావేటర్, సీడ్ డ్రిల్‌లు విడివిడిగా ఈ నెల 20వ తేదీన ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహించబడునని పీఏసీఎస్ సెక్రటరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు 2012వ సంవత్సరం మోడల్‌కు చెందిన ట్రాక్టర్‌కు రూ.15వేలు, శక్తిమాన్ రొటావేటర్ రూ.5వేలు, సీడ్ డ్రిల్ రూ.5వేలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలియజేశారు. పూర్తి వివరాలకు పీఏసీఎస్ సహకార పరపతి సంఘం చర్ల కార్యాలయంను సంప్రదించాలని సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలి



కొత్తగూడెం క్రైం, జూన్ 16 - ప్రభాతవార్త:
ముస్లీం సోదరులు బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొత్తగూడెం త్రీటౌన్ సీఐ తెలిపారు. త్రీటౌన్ పరిధిలోని ముస్లీం సోదరులతో ఆయన సమావేశం నిర్వహించారు. పండుగ పూట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ప్రతీ మసీదు, ఈద్గాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నామన్నారు.

## సీనియర్ న్యాయవాది మృతికి సంతాపం

కొత్తగూడెం లీగల్, జూన్ 16 - ప్రభాతవార్త:



ప్రముఖ సీనియర్ న్యాయవాది నిమ్మల సోమిరెడ్డి అకాల మరణానికి బార్ అసోసియేషన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఆదివారం హైద రా బాద్ ఆస్పత్రిలో నిమ్మల సోమిరెడ్డి మరణిం చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... విప్లవోద్యమం తొలితరం బాటసారి చంద్ర పుల్లారెడ్డి, రాధక్క ల అనుచరుడు క్రమశిక్షణకు మారుపేరు , జిల్లా అశ్వాపురంకు చెందిన వారు కాశిరెడ్డి వద్ద జూనియర్‌గా, అనతికాలంలోనే ప్రముఖ న్యాయవాదిగా పేరొందిన నిమ్మల సోమిరెడ్డి మరణం న్యాయవాదులకు తీరని లోటని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో తోట మల్లేశ్వరరావు, రవిచంద్ర, సాదిక్ పాషా, ప్రతిభ, రాధాకృష్ణ మూర్తి, వెలగల నాగిరెడ్డి, రావి విజయ్‌కుమార్, రజాక్, పుల్లయ్య, రామారావు, రమణారెడ్డి, పొనుగోటి కిషన్ రావు, కిలారు పురుషోత్తం, సింగ్ ఉపేందర్, నాగేశ్వరరావులు ఉన్నారు.

## ఘనంగా సాయిబాబా ఆలయ పదో వార్షికోత్సవం



రుద్రంపూర్, జూన్ 16 - ప్రభాతవార్త:
మండలంలోని గౌతంపూర్‌లో ఉన్న శ్రీ షిరిడీ నాగసాయిబాబా దివ్యా మందిరం పదవ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో పాటు హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం కాగడ హారతి, 101 కలశాలలో ఆవుపాలు, పళ్లరసాలు, పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.



అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

## నేటి నుంచి మహాకుంభాభిషేకం మహోత్సవాలు

రుద్రంపూర్, జూన్ 16 - ప్రభాతవార్త:
దేవాలయం దానిలోని దేవతల శక్తిని పునరుద్ధరించడానికి మహాకుంభాభిషేకాలు చేసానతరు. ఇందులో భాగంగా సోమవారం నుంచి మూడు రోజుల పాటు రుద్రంపూర్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలోని శ్రీ సీతారామా భక్తాంజనేయ, శ్రీ రుద్రలింగేశ్వర, మృత్యుంజయ సహిత నవగ్రహ, సుబ్రహ్మణ్యేశ్వర, శ్రీ షిరిడీసాయి బాబా, గురుదత్తా, శ్రీ రాజరాజేశ్వరి దేవి, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల మహాకుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభమవుతున్నాయని ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమాలు సోమ, మంగళ, బుధ వారాల్లో ప్రత్యేక పూజలు, మహోమాలు నిర్వహించనున్నారు. సోమవారం నుంచి ధ్వజపట ఆదివాసం, ధ్వజారోహణం, ఆరాధన తదితర పూజలు చేస్తారన్నారు.

## సొంతఖర్చులతోనే శిక్షణ పొందుతున్న ఉద్యోగులు



రుద్రంపూర్, జూన్ 16 - ప్రభాతవార్త:
సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఇంటర్నల్ ఉద్యోగులకు సింగరేణిలో ఈపీ ఆపరేటర్ వేకెన్సీ ఉండటంతో యాజమాన్యం సర్క్యులర్ జారీ



చేయడం జరిగింది. ఏరియాలోని రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో సింగరేణి సంస్థ ద్వారా ఉద్యోగుల ట్రైనింగ్ కోసం లారీ ప్రైవేట్ వెహికిల్ ఏర్పాటు చేసి ఒక్కరోజు ఉంచి మరుసటి రోజు తీసేయడం జరిగింది. ఇంత పెద్ద సింగరేణి సంస్థలో అత్యధిక ఉత్పత్తి సాధించే కొత్తగూడెం ఏరియాలో యాజమాన్యం ఒక లారీ ఏర్పాటు చేయలేకపోవడం చాలా బాధాకరమని, వారు సొంత డబ్బులు పెట్టుకొని లారీ ఏర్పాటు చేసుకొని ట్రైనింగ్ చేసుకోవడం జరుగుతుంది. ట్రైనింగ్ తీసుకుంటున్న ఉద్యోగులు ఈ విషయాన్ని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ దృష్టికి తీసుకొచ్చారు. ఏదైతే గత ఏడాది ప్రొఫెసనరీ టెస్టులో ఆరు టైర్ల లాంగ్ చాసిస్ లారీ ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం కూడా సిం గరేణి సంస్థ ద్వారా అదే సిక్స్ టైర్స్ లాంగ్ చాసిస్ లారీని 18,19 తేదీల్లో పరీక్ష కోసం ఏర్పాటు చేయాలని జీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## లైంగిక దాడులు జరిపే నిందితులను శిక్షించాలి



కొత్తగూడెం టౌన్, జూన్ 16 - ప్రభాతవార్త:
ఆడపిల్లలను వేదించిన ఆడపిల్లలపై లైంగిక దాడులు జరిపే నింధితులను, కామాంధులపైన వెంటనే శిక్షలు అమలు కావాలని, నింధితులకు మరొకసారి ఇలాంటి అరాచకాలు చేయాలంటే వణుకు పుట్టే విధంగా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌బాద్ మండలం కాట్నపల్లిలోని రైస్ మిల్లులో గురువారం అర్ధరాత్రి అత్యాచారం చేసి హత్య చేసిన నింధితుని వెంటనే శిక్షించాలని అన్నారు. బీహార్‌కి చెందిన వినోద్ అనే నింధితుడు నేరానికి ముందు బాలికను వెళ్తున్న దృశ్యం సీసీ టీవీ కెమేరాలకు చిక్కిందని, బాధితురాలు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన కూలీ దంపతుల కుమార్తె అని సమాచారం అన్నారు. సోదాల అనంతరం హైదరాబాద్‌లో పోలీసులు నింధితున్ని అదుపులోకి తీసుకున్నారన్నారు. ఈ ఘటనలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి జ్యోతి, సరిత, బోడ దివ్య, సున్నం లక్ష్మీ, కృష్ణవేణి, పద్మశ్రీ, నాగోలు శ్రీలక్ష్మీ, శారద, సావిత్రి, విజయలక్ష్మీ, సుశీల, వీరమ్మలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం

కొత్తగూడెం టౌన్, జూన్ 16 - ప్రభాతవార్త:
విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని టీజీఎన్‌పీడీసీఎల్ నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం బక్రీద్ పండుగ సెలవైనా కానీ ప్రజావాణి ఉంటుందని, ఏఈఈ మొదలు ఎస్‌ఈ వరకు ఇంజనీర్లు, ఈఆర్‌వో కార్యాలయాల్లో ఈ కార్యక్రమం చేపట్టాల్సి ఉందని, ఎస్‌ఈ బీకం సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఈఈ, ఏడీఈ, డీఈ, ఈఆర్‌వో కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఈ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, ఎస్‌ఈ కార్యాలయాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినియోగదారుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## వసతి గృహాల్లో శానిటేషన్ పనులు



చంద్రుగొండ, జూన్ 16 - ప్రభాతవార్త:
మండలంలోని చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కేజీబీవీ హాస్టల్, ఎస్టీ బాలికల వసతి గృహం, బీసీ బాలికల వసతి గృహం, ఎస్సీ బాలుర వసతి గృహాల్లో ఆదివారం దోమల మందు పిచికారి చేయించారు. దోమల నివారణ చర్యలతోనే వ్యాధులను నియంత్రించవచ్చని,



పరిసరాలు పరిశుభ్రత, ప్రాముఖ్యత ఇవ్వాలని వైద్యాధికారి కే. తనుజ అన్నారు. ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించాలని అన్నారు. తద్వారా దోమలు పుట్టకుండా చేసినట్లైతే వ్యాధులను నివారించవచ్చని అన్నారు. గ్రామాల్లో ఇంటి చుట్టుపక్కల నీరునిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ కుమారస్వామి, హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, హాస్టల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయం దేవాలయంతో సమానం



చంద్రుగొండ, జూన్ 16 - ప్రభాతవార్త:
కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దేవాలయంతో సమానమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. చంద్రగొండలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఏ సమస్య వచ్చినా కార్యాలయంలో కూర్చొని చరించచాక తన వద్దకు రావాలన్నారు. పలు రకాల సమస్యలపై వచ్చే పేదలకు పార్టీ కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతీ కార్యకర్త ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటి వరకు ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ బాగా వచ్చిందని ఆయన అన్నారు. కార్యకర్తలు, నాయకుల కృషి వల్లే ఇంత మెజార్టీ వచ్చిందన్నారు. ఇదే విధంగా పార్టీని మరింత అభివృద్ధి చేయాలన్నారు. పార్టీ కార్యాలయానికి ముందు ప్రధాన సెంటర్‌లోని ఇందిరాగాంధీ విగ్రహానికి ఆయన పూలమాలవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి, ఎంపీటీసీలు, నాయకులు భోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, కృష్ణారెడ్డి, ఏడుకొండలు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ 142 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా రామారావు

## - అభినందించిన ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ, జూన్ 16 - (ప్రభాతవార్త): తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ 142) కేటీపీఎస్ ఏ కాలనీలోని సంఘం కార్యాలయంలో ఆదివారం యూనియన్ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సమావేశం జరిగింది. యూనియన్ జెండాను రాష్ట్ర అడిషనల్‌జనరల్ సెక్రటరీ వెంకటరెడ్డి ఎగురవేశారు. ఇటీవల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ఖాజామొయినుద్దీన్ మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సభ్యులందరితో కలిసి మూడు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కేవీ రంగారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షుడు మరణించడంతో ఆ పదవిని భర్తీనత చేయాలని నిర్ణయించడంతో రాష్ట్ర కార్యవర్గం పాల్వంచలో సమావేశమై రాష్ట్ర అధ్యక్ష పదవికి సెంట్రల్ కార్యవర్గం నుంచి నామినేషన్లను పిలుస్తూ



తీర్మానం చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గం నుంచి 14 మంది సభ్యులు హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్ష పదవికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రామారావును, శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి నాగిరెడ్డి, కేటీపీఎస్ నుంచి శ్రీనివాసచారీలు ప్రతిపాదించగా, వరంగల్ ట్రాన్స్ కో నుంచి కోటేశ్వరరావు, ఎం.అనీల్‌కుమార్‌లు బలపర్చారు. నిబంధనల ప్రకారం ఎన్నికల జరిగే సమయానికి ఒక్కరి పేరును మాత్రమే ప్రతిపాదించడంతో రామారావు ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ వెంకటరెడ్డి ప్రకటించారు. ఈ



మేరకు రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ వెంకటరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రామారావుకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాసాచారీ, వెంకటరెడ్డి, సత్యరాజ్ స్టీవెన్, నాగిరెడ్డి, కోటేశ్వరరావు, ఎం.అనీల్ కుమార్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, శివరాం, నాగభూషణం, ఎర్రగడ్డ ప్రసాద్, తోలెం కోటేశ్వరరావు, వెంపటి అనీల్, పబ్బు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## విద్యుత్ సమస్యలపై నేడు ప్రజావాణి

పినపాక, జూన్ 16, ప్రభాతవార్త



రైతులు, విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సమస్యలపై సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కావ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల విద్యుత్ శాఖ కార్యాలయంలో సోమవారం నార్త్ పవర్ డిస్ట్రిబ్యూటర్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సిఎండీ ఆదేశాల మేరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించే దిశగా విద్యుత్ ఉప కేంద్రంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ విద్యుత్ సమస్యలు పరిష్కారానికి సహకరించాలని కోరారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ

పినపాక, జూన్ 16, ప్రభాతవార్త



సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఇ.బయ్యారం ఎస్ఐ వెంకటప్పయ్య ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ భారత దేశం శాంతి నిలయం అని అన్ని మతాలు ఒక్కటే, ఒకరి మనోభావాలను ఒకరు గౌరవించుకోవాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. అన్ని మతాల వారు ఐక్యమత్యంతో ఉంటూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆకతాయి చేష్టలతో సోషల్ మీడియాలో వదంతులను ద్వేషపూర్వకంగా సృష్టిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఏదైనా సంఘటన గురించి ముందస్తు చట్టబద్ధమైన సమాచారం ఇస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి

భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌బాద్‌లో ఆరు సంవత్సరాల బాలికపై జరిగిన అత్యాచార, హత్య ఘటన నిరసిస్తూ నిందితుని బొమ్మను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద దిష్టిబొమ్మను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నాయకులు నేరెళ్ల జోసఫ్, పోతుల పవన్, పంగ మహేందర్, జడల రాజేశ్వరి, గోలి రాజేశ్వరి, రేవెల్లి రాధిక, కసరబోయిన ఓంకార్, మాతంగి దిలిప్, అరవింద్, రక్షిత తదితరులు పాల్గొన్నారు.

## సుగుణ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



సారపాక, ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండలం సారపాక నివాసి గతంలో సారపాక పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి ప్రస్తుతం ఆళ్ళపల్లి ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న బత్తిన శ్రీనివాస్ మాతృమూర్తి బత్తిన సుగుణ దశదినకర్మ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సర్వేంద్రియానం నయనంప్రధానం అనే నానుడిని బత్తిన సుగుణ పాటించారని, తన మరణానంతరం తన అవయవాలు ఎవరికైనా అవసరమైతే ఆ అవయవాలను దానం చేయమని కుటుంబసభ్యులకు చెప్పడం, తన మరణానంతరం తన నేత్రాలను దానం చేయడం ద్వారా ఎప్పటికి సుగుణ జీవించే ఉంటుందని, నేటి తరానికి సుగుణ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ నాయకులు, గెజిటెడ్ నాయకులు. కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ రామారావు, బెల్లంకొండ వాసుదేవరావు, బెల్లంకొండ ప్రసాద్, ఐటీసీ సీనియర్ యూనియన్ నాయకులు గోనె దారూగ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గారపాటి సూర్యనారాయణ,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, కొనకంచి శ్రీను, బాలి శ్రీహరి, ఐటీసీ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు గోనె రామారావు, ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, ఐటీసీ యూనియన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, టీఎన్‌టీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు చేయూత

దుమ్ముగూడెం ప్రభాతవార్త: దుమ్ముగూడెం మండలం పత్తిపాక గ్రామం బాలరాజు పూర్తిగా ఇల్లు కాలిపోయిన కుటుంబాన్ని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు పరామర్శించి బాధిత కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఇచ్చే వంట పాత్రలు, బట్టలు, టార్పాలిన్, రూ.3వేలు నగదును స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఇలాంటి విపత్తులు జరిగినప్పుడు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చినందుకు సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ యోగి సూర్యానారాయణ, లైన్స్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి, సీనియర్ లయన్ మెంబర్ బిల్లిపల్లి రంగారెడ్డి, కాపుల నాగరాజు, ఎండి.నవాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా హనుమత్ కల్యాణం



పాల్వంచ టౌన్, జూన్ 16 - (ప్రభాతవార్త): పాత పాల్వంచలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో జ్యేష్ట శుద్ద దశమి సందర్భంగా ఆదివారం సువర్చల ఆంజనేయ స్వామి కల్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. పూజారులు భాను, రంగాచారిల ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. సుమారు 500 మందికి అన్నదానం



ప్రారంభించారు. షణ్ముఖ కిరాణా మర్చంట్ యజమాని కూరా రాజశేఖర్ కుమారుడు షణ్ముఖ దంపతుల ఆధ్వర్యంలో సుమారు 500 మందికి అన్నదానం చేశారు. ఈ కళ్యాణాన్ని శ్రీరామదండు హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించగా మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, గండు భరత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న కొత్వాల



పాల్వంచ టౌన్, జూన్ 16 - (ప్రభాతవార్త): పాల్వంచలో జరిగిన పలు శుభకార్యాల్లో డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని కాంట్రాక్టు కాలనీలో ఐఎన్‌టీయూసీ నాయకులు జాలె కరుణాకరరెడ్డి గృహంలో సత్యనారాయణస్వామి వ్రత పూజల్లో కొత్వాల పాల్గొని అభినందించారు. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన తోకల వెంకన్న కుమారుని వివాహ వేడుకల్లో కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, మధు, పైడిపల్లి మహేష్, గండు భరత్, ధర్మసోత్ ఉపేందర్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ లయన్స్‌క్లబ్ 2వ చాటర్ నైట్, 3వ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

<u>*వైరా, జూన్16,ప్రభాతవార్త:*</u>

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో 2వ చాటర్ నైట్ ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన చాటర్ నైట్ కార్యక్రమంలో ఇండక్షన్ ఆఫీసర్ లయన్ కెవి.ప్రసాద్ న్యూమెంబర్స్ చే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సంవత్సరం



సర్వీస్ కార్యక్రమాలు చేసినందుకు గాను కల్బ్ డిస్ట్రిక్ట్‌లో మొదటి స్థానంలో ఉందని తెలియజేశారు. ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ గ్రేట్ విజన్ క్లబ్ నూతన కార్యవర్గ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఉపాధ్యక్షులు గంగవరపు కిషన్‌రాయి, సెక్రటరీ జాల పుల్లారావుని ట్రెజరర్ ఉయ్యూరు రామకృష్ణలను ప్రమాణస్వీకారం చేయించారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ సేవా కార్యక్రమాలు తన



శక్తివంచనకు కృషి చేసి క్లబ్‌ను ముందంజలో ఉంచుతానని తెలియజేశారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సిహెచ్‌వి.శివప్రసాద్ మాట్లాడుతూ గత సంవత్సరం 175 సేవా కార్యక్రమాలు చేసిన వుంద్రు వరలక్ష్మిని అభినందించారు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. గాట్ అంబాసిడర్స్ లయన్ మోత్కూరు మురళీధర్‌రావు, డాక్టర్ రాఘవరెడ్డి నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, కోడె సతీష్‌కుమార్, దశరథ్ జెల్లా తుమ్మలూరి మురళీధర్‌రెడ్డి, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు, డిపిసి.రావు, కొమ్మినేని భారతి, శివప్రసాద్, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, దివ్య, వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, రీజియన్ సెక్రటరీ ఏడునూతల బుచ్చిరామారావు, రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, డాక్టర్ చంద్రకళ, వనమా విశ్వేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, నూకల



ప్రసాదరావు, మాదినేని దుర్గాప్రసాద్, చింతోజు నాగేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేష్, హనుమాయమ్మ, రాయపూడి వెంకటేష్, చెరుకూరు శ్రీనివాసరావు, మచ్చా రామారావు, మిట్టపల్లి నాగి, సూర్యదేవర శ్రీధర్, యనమద్ది శ్రీనివాసరావు, గంగవరపు కిషన్, న్యాలిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ పోతినేని భూమేష్, కుర్రా సుమన్, క్లబ్ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# క్రమం తప్పని వైద్యసేవలు చారిత్రాత్మకం: చింతనిప్పు వెంకటయ్య

<u>*వైరా, జూన్16,ప్రభాతవార్త:*</u>

బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో 108 నెలలు నుంచి క్రమం తప్పని వైద్యసేవలు అందించడం చారిత్రాత్మకమైన కృషి అని వైరా ప్రముఖులు చింతనిప్పు వెంకటయ్య అన్నారు. ప్రతి నెల మూడో ఆదివారం వైరా సిపిఎం కార్యాలయంలో బోడేపూడి కళానిలయం వైద్య శిబిరం గత 108 నెలల నుంచి క్రమం తప్పకుండా నిరంతరంగా నిర్వహించడం జరుగుతుంది. ఆదివారం ఖమ్మం ప్రముఖ వైద్యులు చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా వైరా



ప్రముఖులు చింతనిప్పు వెంకటయ్య, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఆధునియ యుగంలో ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆహార అలవాట్లు మార్చుకోవాలని సూచించారు. డాక్టర్ల బృందం క్రమం తప్పకుండా వైద్యశిబిరానికి హాజరుకావడం వలన బోడేపూడి వైద్యశిబిరంలో రెండు రాష్ట్రాల నుంచి ప్రజలు సేవలు పొందడం జరుగుతుందని అన్నారు. ఈక ఆర్యక్రమంలో పాపినేని రమేష్, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, గుడిమెట్ల రజిత, మాదినేని రజిని, గుడిమెట్ల మోహన్‌రావు, అనుమోలు రామారావు, పాసంగులపాటి చలపతిరావు, కంభంపాటి సత్యనారాయణ, అయిలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్యం మాత్రమే ఆర్‌ఎంపీలు చేయాలి

<u>*కారేపల్లి, జూన్ 16, ప్రభాతవార్త :*</u>

గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు పరిధికి మించి వైద్యం చేయొద్దని సింగరేణి సీఐ బి తిరుపతిరెడ్డి ఆదివారం పేర్కొన్నారు. కారేపల్లి మండల పరిధిలోని క్రాస్ రోడ్‌లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన సింగరేణి మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా సింగరేణి సీఐ బి తిరుపతిరెడ్డి, మండల వైద్యాధికారి భూక్యా సురేష్‌లు పాల్గొని గ్రామీణ వైద్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... గ్రామాలలో పనిచేసే ఆర్‌ఎంపీలు రాజకీయాల కతీతంగా ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందించాలని సూచించారు. ఎవరైనా పరిధికి మించి వైద్యం చేస్తే చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో పనిచేస్తున్న కొందరు గ్రామీణ వైద్యులపై తమకు ఫిర్యాదులు అందాయని నిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారితో మమేకమై ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలన్నారు. ఎవ్వరు కూడా ఏలాంటి అనుమతులు లేకుండా భారీ స్దాయిలో మందులు తీసుకొచ్చి నిల్వ ఉంచుకోరాదన్నారు.

**– ఆర్‌ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి.... మండల వైద్యాధికారి జి సురేష్**

గ్రామాలలో పనిచేసే ఆర్‌ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని సింగరేణి మండల వైద్యాధికారి జి సురేష్ అన్నారు. గ్రామీణ వైద్యులు అత్యధిక మోతాదు కలిగిన యాంటీబయాటిక్స్ కానీ, స్టెరాయిడ్ ఇంజక్షన్‌లు కానీ ఇవ్వవద్దని ఒకవేళ ఎవరైనా ఇస్తే వారిపై కేసు నమోదు చేసి వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆర్‌ఎంపీలు పనిచేయాలన్నారు.

గ్రామీణ వైద్యులు రాత్రనక, పగలనక గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించి వారి మనన్నలు పొందాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు సూచించారు. గ్రామాలలో ప్రాథమిక వైద్యం మాత్రమే చేస్తున్న గ్రామీణ వైద్యులపై ఐఎంసి డాక్టర్ల బృందాలు తనిఖీల పేరుతో ఆర్‌ఎంపీలను భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు. క్వాలిఫైడ్ డాక్టర్ల ఆస్పత్రులలో కనీసం 5సంవత్సరాల పైగా కాంపౌండర్లుగా పనిచేసిన అనుభవంతో ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను పెట్టుకొని జీవిస్తున్నామని రాష్ట్రంలో ఒకరో, ఇద్దరో ఆర్‌ఎంపీలు చేసిన వైద్యం వికటించి



జరిగిన తప్పులకు గ్రామీణ వైద్యుల వ్యవస్థపై నిందలు వేయటం సరిగా కాదన్నారు. అధిక మోతాదులో యాంటీబయోటిక్స్ వాడుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలి. కానీ జిల్లాలోని అందరి ఆర్‌ఎంపీలపై తనిఖీల పేరుతో దాడులు చేయటం సహేతుకం కాదన్నారు. ప్రభుత్వం ప్రాథమిక వైద్యం చేసేందుకు శిక్షణ ఇచ్చి గుర్తింపు నివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు, వెంకటాచారి, జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటరామయ్య, వాసుదేవరావు, కారేపల్లి, కామేపల్లి, ఇల్లందు మండలాల అధ్యక్షులు మండేపూడి వీరయ్య చౌదరి, దుస్సా మనోహర్, మల్లికార్జున్, నాయకులు మొహమ్మద్ షాదిక్ అలీ, బివెంకటేశ్వర్లు, ఆకారపు రఘు, దాసరి వెంకటేశ్వర్లు, గణితి సైదులు, మధు, బండి వెంకటేశ్వర్లు, కొండలరావు, హైమద్ పాషా తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వీధి వ్యాపారులకు గొడుగు పంపిణీ



<u>*వైరా, జూన్16,ప్రభాతవార్త:*</u>

లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో లయన్స్‌క్లబ్ గుర్తించిన 8 సేవా కార్యక్రమాలు చేయడంలో భాగంగా మానవతా దృక్పథంతో రోడ్డు ప్రక్కన తోపుడు బండ్ల మీద పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి సాగించే వారికి చేదోడు వాదోడుగా ఎండల నుండి కాపాడుకునేందుకు లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగును పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, మరికంటి రాంగోపాల్, రిషివర్ష తదితరులు పాల్గొన్నారు.

## ఫర్నిచర్ షాపు ప్రారంభం



<u>*వైరా, జూన్16,ప్రభాతవార్త:*</u>

వైరా మున్సిపాలిటీ పరిధిలో తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా గంధం టవర్‌లో రాయల్ ఫర్నిచర్ షాపును వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన ఫర్నిచర్ షాపు వ్యాపారం దినదినాభివృద్ధి చేస్తూ మంచి లాభాల్లో వ్యాపారం అభివృద్ధి చెందాలని వ్యాపారంలో మంచి పేరు సంపాదించాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం వ్యాపారం యాజమాన్యాన్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, పాలేటి నరిసంహారావు, సిరిపురం ఎంపిటిసి మట్టూరి కృష్ణారావు, కట్ల రంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, కొప్పురావూరి శబరినాథ్, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, సింగరాయపాలెం ఎంపిటిసి అనుమోలు కృష్ణార్జున్‌రావు, దార్న రాజశేఖర్, కోసూరి శ్రీను, కట్ల సంతోష్, నంద్రు నాగరాజు, తోటకూర గోపి, బండారు తిరుపతిరావు, దరావత్ శంకర్‌నాయక్, షేక్ జాని పాల్గొన్నారు.

## వర్షాల రాక కోసం పురాతన మైసమ్మ తల్లికి మొక్కులు

<u>*కారేపల్లి, జూన్ 16, ప్రభాతవార్త :*</u>

కారేపల్లి మండల ఎర్రబోడు గ్రామంలోని పురాతన మైసమ్మతల్లికి వర్సాలు బాగా కురవాలని ఆదివారం రైతులు మొక్కులు మొక్కారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వజ్జ రామారావులు మాట్లాడుతూ.... తమ గ్రామంలోని పురాతన మైసమ్మ తల్లికి మొక్కులు మొక్కితే తాము కోరిన కోరికలు తీరుస్తుందని అందుకే ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండాలని ఆ తల్లికి మొక్కామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పూనెం బాబు, నాగేశ్వరరావు, కురసం బిక్షం, శ్రీను, భద్రయ్య, శేఖర్, నాగేంద్ర, రాగోలు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఊరికొక్క మధుబాబు ఉంటే చాలు ప్రభుత్వంతో పనిలేదు

### బస్ షెల్టర్ ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల



సత్తుపల్లి-ప్రభాతవార్త

సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో స్వర్గీయ దాసరి వీరారెడ్డి లక్ష్మీకాంతమ్మల జ్ఞాపకార్థం మండల పరిషత్ ఉపాధ్యక్షులు దాసరి వెంకటరామిరెడ్డి(చిట్టినాయన) తనయుడు వ్యాపారవేత్త మండల యువజన కాంగ్రెస్ నాయకులు దాసరి మధుమోహన్‌రెడ్డి సొంత నిధులతో, బస్‌షెల్టర్, కమ్యునిటీ హాల్ పోస్టాఫీస్ భవనాలను రూ.30లక్షలతో



నిర్మించిన వాటికి రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంఎల్ఏ డాక్టర్ మట్టారాగమయి దయానందల్ ఆదివారం ప్రారంభం చేశారు. సభలో తుమ్మల మాట్లాడుతూ గంగారం లో యువకుడైన మధుమోహన్‌రెడ్డి కోట్లాది రూపాయల సొంత నిధులతో, పార్టీలకతీతంగా ప్రజలకు అవసరమైన పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడాన్ని, ఆయన కొనియాడారు. ఇలాంటి వ్యక్తులు ఊరికొక్కరుంటే ప్రభుత్వంతో అవసరం ఉండదని, ఈ సేవలను ప్రశ ంశించారు. సంపాదనే ధ్యేయంగా జీవించే ఈ రోజుల్లో, తన సంపాదనలో కొంత మేరకు తన జన్మభూమికి ప్రజాహిత పనులను అందించడం ముదావహమన్నారు. నూతనంగా నిర్మించిన బస్‌షెల్టర్‌తో పాటు, గ్రామంలో గౌడ కులస్థుల కమ్యునిటీ భవనాన్ని, చాకలి ఐలమ్మ విగ్రహం చుట్టూ కాంపౌండ్, ప్రజలకు



తాగునీటికోసం ఉచితంగా, స్వచ్ఛమైన తాగునీరు సమకూర్చడం, ఇలానే మరెన్నో ప్రజాకార్యక్రమాలు చేస్తున్న మధు సేవలు మరువరానివన్నారు. ఈసందర్భంగా ఆయన్ను తుమ్మల-రాగమయిలు సన్మానించారు. అనంతరం ఈ ప్రజాప్రతినిధులను కూడా మధుమోహన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టాదయానంద్ విజయ్ కుమార్, ఆర్‌టిసి డిఎం రాజ్యలక్ష్మి, తహశీల్దార్ యోగేశ్వరరావు, ఎసిపి అనిశెట్టి రఘు, ఎంపిడిఓ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు శివవేణు, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ తోట సుజలారాణి, గాదె చెన్నారావు, దొడ్డా శ్రీనివాసరావు, బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, చల్లగుళ్ళ నరసింహారావు, కమల్‌పాషా, కోలగట్ల చెన్నకేశవరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుండాల ప్రభాతవార్త:

గుండాల మండలంలోని సుద్దాల జడ్పీహెచ్ఎస్‌లో 2007-08 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మాధవి లత, జగన్, జయశ్రీ, కృష్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కల్లూరు ఎంపిపి బీరవల్లి రఘు

### - క్షతగాత్రుని హాస్పటల్‌లో చేర్పించి దగ్గరుండి వైద్యం చేయించిన ఎంపిపి



కల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త

కల్లూరు శాంతినగర్‌కు చెందిన మంద చిన్న కృష్ణ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ప్రమాద స్థలి సమీపంలో ఉన్న కల్లూరు ఎంపిపి బీరవల్లి రఘు మానవతా దృక్పదంతో స్పందించి 108కు కాల్ చేసి దగ్గర్లో ఉన్న ప్రజా వైద్యశాలకు తరలించి, దగ్గరుండి వైద్యం చేయించారు. క్షతగాత్రుని వివరాలు తెలుసుకుని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి వివరాలు తెలియజేశారు. మానవతా దృక్పదంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించడం గొప్ప విషయం అని స్థానిక ప్రజలు ఎంపిపిని అభినందించారు.

## గుట్కా విక్రయాలు జరిపితే కేసులు

కల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త



నిషేధిత గుట్కా విక్రయాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కల్లూరు ఎస్సై షాకీర్ తెలిపారు. యువత ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతున్న మత్తుకు బానిసవుతున్న నిషేధిత గుట్కా, అంబర్, ఖైనీలను విక్రయిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దొరికితే ఎలాంటి వారినైనా వదిలేదని తెలిపారు. గుట్కాలు అమ్మే వారి సమాచారం అందిస్తే అట్టి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## రామిశెట్టిని పరామర్శించిన మంత్రి తుమ్మల



కల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త

సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. ఇటీవల రామిశెట్టి సుబ్బారావు సతీమణి లక్ష్మీ సరోజిని మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తుమ్మల వారి నివాస గృహానికి వెళ్ళి రామిశెట్టి లక్ష్మీ సరోజిని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రామిశెట్టి కుమారుడు సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి లక్ష్మణరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తోట సుజలారాణి, చల్లగుళ్ళ నరసింహారావు, ఉడతనేని అప్పారావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, టోపి శ్రీను, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, గాదె చెన్నకేశవరావు, వినుకొండ కృష్ణ, సోమరాజు సీతారామారావు, కమల్‌పాషా, తోట నాని, కాకిత రామారావు, మానుకోట ప్రసాద్‌తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లింగమంతుల స్వామి నెలవారం పండుగ

పెన్‌పహాడ్,16జూన్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన లచ్చిమల్ల సైదులు ఇటీవల అనారోగ్యంతో మరణించగా,ఆదివారం టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెవుల భిక్షం ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. సైదులు వామపక్ష భావజాలంతో జీవితాంతం గడిపారని కొనియాడారు.ఆయన కుమారుడు టియుటిఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షులు,ప్రభుత్వ ఉపాధ్యాయుడు లచ్చిమల్ల వెంకన్నను,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట జిల్లా నాయకులు పోదిల కృష్ణ,మాజీ ఎంపిటిసి గుర్రం అమృతరెడ్డి,పరెడ్డి వీరారెడ్డి,దయాకర్‌రెడ్డి, సురేష్,పెరుమాళ్ల హుస్సేన్,తదితరులు ఉన్నారుర.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి



తల్లాడ, జూన్ 16, ప్రభాతవార్త

మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఆదివారం జరిగిన గొడుగునూరి సంజీవరెడ్డి (లేటు) - వెంకటమ్మ మనుమరాలు భావన పుష్పాలంకరణ వేడుకలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ గ్రామ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సండ్ర

పెనుబల్లి, జూన్ 16, ప్రభాతవార్త



బక్రీద్ పండుగను సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలంతా సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. ఈ సందర్భంగా ముస్లీం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా సండ్ర పేర్కొన్నారు.

## మేకల వీరస్వామికి లక్కినేని ఆర్థిక సహాయం



కల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని డబుల్ బెడ్రూంలో నివాసముంటున్న ట్రాక్టర్ డ్రైవర్ మేకల వీరస్వామి ప్రమాదానికి గురికాగా విషయం తెలుసుకున్న నాయకులు లక్కినేని రమేష్ ఆదివారం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో దామాల శ్రీను, మాజీ ఎంపిటిసి దామాల రాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న లారీ..ఒకరు మృతి

### -రోధించిన కుటుంబ సభ్యులు

కాళేశ్వరం, జూన్ 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం బీరసాగర్ గ్రామం ఆదివాసి నాయకపోడ్ కులానికి చెందిన జైన మధునయ్య లారీ ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీరసాగర్ గ్రామానికి చెందిన జైన మధునయ్య వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉట్లపల్లి పోచమ్మ దర్శనం కోసం వెళ్లి దర్శన కార్యక్రమాలు ముగించుకొని మోటారు సైకిల్‌పై మధునయ్య ఇంటికి తిరిగి వస్తుండగా కాళేశ్వరం గ్రావిటీ కెనాల్ వద్ద కాళేశ్వరం వైపు నుండి భూపాలపల్లి వెళ్తున్న టిఎస్23టి9242గల ఇసుక లారీ బైక్‌ను ఢీకొనగా మధునయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ చేరుకొని పంచనామ నిమిత్తం మృతదేహాన్ని మహదేవపూర్ సామాజిక వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకొని బోరున విలపిస్తూ గుండెలు అవిసేలా రోదించడంతో పలువురిని కలిచి వేసింది. ప్రమాదానికి కారణమైన లారీని కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై భవాని సేన్ వెల్లడించారు.

## మంత్రి తుమ్మలను కలసిన ఎంఎల్ఎ జీఎస్సార్



భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును శనివారం హైదరా బాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజక వర్గంలోని చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. శాయంపేట చేనేత సహకార సంఘం దగ్గర నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేసి పెండింగ్ ఉన్న కార్మికుల బిల్లులను విడుదల చేయాలని కోరారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించి ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుటకు చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఎంఎల్ఎ వెంట ఎన్ఎస్ఆర్ సంపత్‌రావు, గండ్ర సత్యనారాయణరెడ్డి, కిషన్‌రావు తదితరులు ఉన్నారు.

## నేడు కేటికే 1వ గనిలో బాయిబాట

భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో సోమవారం ఉదయం 7 గంటలకు బాయి బాట కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య తెలిపారు. ఐఎన్‌టియుసి సెక్రటరి జనరల్ బి జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు గని ఆవరణలో బాయి బాట కార్యక్రమం నిర్వహిస్తున్నందున కేంద్ర కమిటీ, బ్రాంచీ కమిటీ, ఫిట్ కమిటీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## లాభాల్లో 40 శాతం వాటా చెల్లించాలి

భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త

సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన వాస్తవ లాభాల్లో నుండి కార్మికులకు 40 శాతం వాటా చెల్లించాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. 2022=23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ 67.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి రూ. 33200 వ్యాపారం చేసిందని, రూ. 2222 కోట్ల నికర లాభాలను ఆర్జించగా అందులో నుంచి కార్మికులకు 32 శాతం రూ. 711.18 కోట్లు పంపిణీ చేసిందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 37 వేల కోట్ల టర్నోవర్ సాధించినందున కార్మికులకు 40 శాతం వాటాను కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు.

## చిన్నారిని ఆశీర్వదించిన గోపాల్‌రెడ్డి




కామేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి మనుమడు పుట్టిన రోజు వేడుకల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపిటిసిలు రాంరెడ్డి జగన్నాధరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావ్‌సింగ్ పాల్గొన్నారు. ఆదివారం మహబూబాబాద్‌లో నిర్వహించిన ప్రథమ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని వారు గోపిరెడ్డి మనువడిని ఆశీర్వదించారు.

## చెన్నకేశవులు సేవలు చిరస్మరణీయం: డీఎస్పీ

నిడమనూరు, జూన్ 16, ప్రభాతవార్త:

జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, పోలీస్ అమరవీరుడు ఉన్నం చెన్నకేశవులు సేవలు చిరస్మరణీయమని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. ఆదివారం నిడమనూరు పోలీస్ స్టేషన్, యూత్‌క్లబ్ అధ్వర్యంలో అమరవీరుడు ఉన్నం చెన్నకేశవులు 21వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్న పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్న కేశవులు చౌతికంగా లేకపోయిన అతన్ని ప్రతి సంవత్సరం స్మరించుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. 2003 జూన్ 16న మేళ్లచెరువు మండలం నెమలిపురి గ్రామంలో డ్యూటీలో ఉన్న పోలీసులపై నక్సల్స్ మందుపాతకు గురై చనిపోయిన ముగ్గురిలో ఒకరైన నిడమనూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ చెన్న కేశవులన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గోపాలరావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య, ఉన్నం శ్రీనివాస్, ఏఎస్ఐ జోజి, జాతీయ కబడ్డీ క్రీడాకారులు ఎం. వెంకటయ్య, షహీద్, పోలేపల్లి యాదగిరి, పెద్దమాం, రాజు, దుబ్బ శ్రీనివాస్, కుటుంబ సభ్యులు ఉన్నం పూర్ణచందర్‌రావు, ఉన్నం ఉషా కిరణ్, చెన్నకేశవ యూత్ క్లబ్ అధ్యక్షులు ఉన్నం ఈశ్వర్‌ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



కాటారం, జూన్ 16, ప్రభాతవార్త

స్వయం కృషి స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు కొట్టె సతీష్, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్‌లకు బహుజన సాహిత్య అకాడమి వారు వీరి సేవలను గుర్తించి జాతీయ సేవా రత్న అవార్డును ప్రధానం చేసినందుకు గాను ఆదివారం కాటారం మండలకేంద్రంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ అధ్యక్షులు దుర్గి కుమార్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కవ్వల శేఖర్, దుర్గం తిరుపతి, శ్రీధర్ రెడ్డి, మంత్రి లక్ష్మణ్, వీరముస్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తివేణి సంఘమంలో యువకుడు గల్లంతు

### -గాలింపు చర్యల్లో పాల్గొన్న ఎస్సై భవాని సేన్

కాళేశ్వరం, జూన్ 16, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో వరంగల్ పట్టణానికి చెందిన గరికపాటి అఖిల్(19) ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి దైవ దర్శనానికి శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర సన్నిధానానికి చేరుకొని త్రివేణి సంఘమ గోదావరి నదిలో కుటుంబ సభ్యులతో కలిసి పుణ్యస్నానాలు ఆచరిస్తుండగా అఖిల్ ప్రమాదవశాత్తు నదిలో పడి గల్లంతు అయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ వారి సిబ్బందితో హుటాహుటిన గోదావరి వద్దకు చేరుకొని యువకుడు గల్లంతైనా ప్రాంతంలో బోటు సహాయంతో స్వయంగా పరిశీలించారు. గోదావరిలో స్థానిక జాలరులకు ఎస్సై తగు సూచనలు చేశారు. యువకుడు లభ్యమయ్యే వరకు గాలింపు చర్యలు కొనసాగిస్తామని ఎస్సై భవాని సేన్ తెలిపారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ప్రజావాణి


### కొత్తలింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు

కామేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:

విద్యుత్ సమస్యల పరిష్కారానికి సోమవారం నుండి విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహించనున్నట్లు కొత్తలింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. కామేపల్లి, కారేపల్లి మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో పాల్గొని ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. కొత్తలింగాల విద్యుత్ రెవిన్యూ కార్యాలయంలో ఏడిఈ, ఏఈలు, ఏఏవో ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జిల్లా ఎస్ఈ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కామేపల్లిలో మంచినీటి బోరుకు మరమ్మత్తులు

కామేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:



కామేపల్లి ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద మంచినీటి చేతి పంపుకు ఆదివారం మరమ్మత్తులు నిర్వహించారు. బోరు రిపేరుకు గురికావడంతో పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ సారధ్యంలో బోరు మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ స్థానికుల భాగస్వామ్యంతో మరమ్మత్తు పనులు నిర్వహించారు. దీంతో ఇక్కడ నీటి సమస్య తొలగిపోయింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మూతి ముత్తయ్య, పేరసాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు జలాభిషేకం

### వర్షాలు సమృద్ధిగా కురవాలని పూజలు





కామేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో గ్రామ దేవతలకు ఆదివారం జలాభిషేకం నిర్వహించారు. వరుణ దేవుడు కరుణించి వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు సంవృద్ధిగా పండాలని తద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరుతూ గ్రామ దేవతలు బొడ్రాయి, ముత్యాలమ్మకు రైతులు, యువకులు, గ్రామస్తులుజలాభిషేకం నిర్వహించారు. తాము దుక్కిదున్ని విత్తిన విత్తనాలు మొలకెత్తలేదన్నారు. ఈ నేపధ్యంలో వర్షాలు కురవాలని, పంటలు పండాలని కోరుతూ జలాభిషేకం, పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని తాళ్లగూడెం, కామేపల్లి, గోపాలపురం, ఆర్‌కెపురం తదితర గ్రామాల్లో జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు చిన్న కోటయ్య, నూతలపాటి నాగేశ్వరరావు, నరేష్, వుచ్చకాయల ప్రభాకర్, అంగడాల అనంతరాములు, కొమ్మినబోయిన రాజు, వెంకటేశ్వర్లు, కంపసాటి నాగేశ్వరరావు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దు వ్యాపారం చతికిలపడబోతున్నది

**తెలంగాణా లిక్కర్ మాఫియాకి చంద్రబాబు దెబ్బ**

**ఎపిలో నాణ్యమైన మందుతో కుదేలవుతున్న బోర్డర్ దుకాణాలు**

**బోర్డర్ వైన్‌షాపుల అక్రమ లాభాలకు భారీ గండి**

**నేటిదాకా సాగిన ఏకఛత్రాధిపత్యం**

**మన సరుకు యథేఛ్ఛగతా ఆంధ్రాకి చేరింది**

**ఇకపై మన ఆబ్కారీకి ఎన్‌డిపి తలనొప్పులు**






**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

పొరుగు రాష్ట్రంలో ఏర్పడ్డ చంద్రాబాబు ప్రభుత్వం తీసుకున్న కొత్త మద్యం పాలసీ.,మన తెలంగాణా సరిహద్దు లిక్కర్ వ్యాపారంమీద తీవ్ర ప్రభావం చూపనున్నది. 2019లో వైసిపి గద్దెనెక్కిన్నాటినుంచీ ఇక్కడి సిండికేట్లకు సిరుల వాన కురిసింది. అక్కడ చెత్త బ్రాండ్లు, నాణ్యతలేమి వంటి కారణాలతో మద్యం ప్రియులంతా సరిహద్దులు దాటడం మనకు కొత్త విషయమేం కాదు. గడచిన ఐదేళ్ళుగా దీనిమీద ప్రభాతవార్త అనేక కథనాలను అందించిన విషయం పాఠకులకు విదితమే. ఉదాహరణకు అశ్వారావుపేట మండలాన్నే చూస్తే, దీనికి సరిహద్దుగా వేలేరుపాడు-కుక్కునూరు-జీలుగుమిల్లి-బుట్టాయగూడెం మండలాలున్నాయి. ఇవన్నీ ఆంధ్రాలోనివే. ఈ ప్రాంతమంతా ఆయమన్ను మందుకోసం ఐదేళ్ళా తహతహ లాడిపోగా, ఈ పర్యవసానాలను మన వ్యాపారులు సొమ్ముచేసుకున్నారు. అశ్వారావుపేట-రాజమండ్రి జాతీయ రహదారిమీద తప్ప మరెక్కడా ఎపి చెక్‌పోస్ట్ పనిచేయలేదు. ఇది కూడా నామమాత్రమే. అనేక సందర్భాల్లో చూసీచూడనట్లు కథ నడిచింది. ఇకపోతే పాపిడిగూడెం- నందిపాడు-గుమ్ముడవల్లి కొత్తూరు గ్రామాల సరిహద్దులో నియంత్రణే లేదు. దీంతో ఇక్కడి సరుకుని ఆ ప్రాంతాలకు అత్యధిక ధరలకు అమ్మడం, తద్వారా రూ.కోట్లు గడించడం ఆనవాయితీగా మారింది. చెబితే నమ్మరుగానీ ఒక్క అశ్వారావుపేట మండలంలోని 6 షాపులవాళ్ళు ప్రతీ నెలా రూ.6కోట్ల లిక్కర్‌ని లిఫ్ట్ చేశారంటే.,అప్పటి ఎపి సర్కార్ తీసుకున్న మద్యం పాలసీ ఇక్కడివారికి ఎంతమేర లబ్ధి చేకూర్చిందో మళ్ళీ చెప్పక్కర్లేదు. ఈ విషయాన్ని ఆ ప్రభుత్వంలోని పెద్దలు నాటి ముఖ్యమంత్రి జగన్ దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్ళినా పట్టించుకోకపోవడంతో, మన వ్యాపారులు పట్టిందల్లా బంగారమై కూర్చుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఆ రాష్ట్రంలోని చెత్తమందుని తాగలేక ఎంత రేటయినా భరించి మరీ తెలంగాణా వైపు చూశారు. అదేవిధంగా దమ్మపేట మండలం మందలపల్లి-చింతలపూడి, కల్లూరు-తిరువూరు ల మధ్యన పెద్దఎత్తున తెలంగాణా బ్రాండ్స్ హద్దులు దాటి అత్యధిక ధరలకు అమ్ముడుపోయాయి. కొందరైతే నేరుగా ఖమ్మం నుంచి లారీలకు లారీల సరుకుని కొనుగోలు చేసి, ఆంధ్రాకి తరలించిన ఉదందాలు అనేకం ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లోని ఆబ్కారీ వారికి కూడా నెలవారీ మామూళ్ళు లక్షల్లోనే వెళ్ళాయి. వారూ చాలావరకూ బాగుపడ్డారు. కాకపోతే అప్పుడప్పుడు పట్టుకున్నట్లు చూపించాలి కాబట్టి రైడ్ చేయడం మొక్కుబడి కేసులు నమోదు చేయడం జరిగింది. అది కూడా ముందే సమాచారం అందించి, దొంగవ్యాపారులు-ఎక్సయిజ్ వారు మిలాఖతయి వ్యవహారాలు నడిపినట్లు ఆంధ్రాపత్రికలే అనేకం రాశాయి.

**ఆ మాఫియాకి చంద్రబాబు దెబ్బ**

ఎపిలో కొత్త సర్కార్ గద్దెనెక్కడంతో ఐదేళ్ళుగా సాగుతున్న మాఫియాకి గట్టి దెబ్బతగిలింది. గడచిన రెండు మూడు రోజులుగా ఆంధ్రాలో పూర్వపు చెత్త మద్యం బ్రాండ్‌లన్నీ రద్దయ్యాయి. వాటి స్థానంలో నాణ్యమైన మందు సరఫరా అవుతున్నది. తాజా పర్యవసానంతో ప్రస్తుతం తెలంగాణా సరిహద్దు లిక్కర్ షాపుల వ్యాపారం పడిపోవడం ఆరంభమైంది. కొన్నిరోజులు పోతే అక్కడ లిక్కర్ వేలం కూడా అమలులోకి వస్తే, లైసెన్స్‌హోల్డర్లు దుకాణాలు తెరిస్తే, ఆ వ్యాపారుల వౌయుక్తిత అజమాయిషీ ఉంటుంది కాబట్టి, సరిహద్దుల్లో కట్టుదిట్టమైన నిఘా ఏర్పడుతుంది. వాళ్లదగ్గరే నాణ్యమైన సరుకు దొరుకుతున్నప్పుడు, పైగా మనకన్నా చౌక ధరలు(ఈమాట చంద్రబాబే తన ఎన్నికల హామీగా చెప్పిన విషయాన్ని గమనించాలి) అయినప్పుడు, ఇక మనకేసి ఎందుకు చూస్తారు. అస్సలు చూడకపోగా మన వ్యాపారులకు మరో ప్రమాదం పొంచి ఉన్నది. తెలంగాణా కన్నా ఆంధ్రాలో రేట్లు తక్కువ, పైగా మంచి మందు, దీంతోఅక్కడినుంచి దొంగచాటుగా మన రాష్ట్రంలోకి ఎన్‌డిపి మద్యం చొరబడే ప్రమాదం కూడా కనుచూపుమేరల్లోనే ఉన్నది. ఒక్క బోర్డర్ ప్రాంతాలేకాకుండా, మన తెలంగాణాలోని ప్రబుద్ధులే ఆంధ్రా సరుకుని పెద్దమొత్తంలో తెలంగాణాకు దొంగచాటుగా తీసుకువచ్చే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇప్పటిదాకా తెలంగాణా వ్యాపారులు బాగుపడ్డారు. ఇకపై ఆంధ్రా వాళ్లకీ ఆఛాన్స్ వస్తుందన్నమాట. ఏదిఏమైనా తన ఆబ్కారీ వారికి ఈ నియంత్రణ అనేది పెను సవాల్ కావచ్చు. అంతేకాదు మన అధికారిక లిక్కర్ డిపోల్లో లిఫ్టింగ్ గణనీయంగా పడిపోవడం తద్వారా మన రాష్ట్ర ఆదాయానికీ గండి పడటం ఖాయం.

## ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్16 - ప్రభాతవార్త:**

ప్రజావాణి కార్యక్రమాన్ని సెలవురోజు కారణంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. బక్రీద్ సందర్భంగా సోమవారం సెలవురోజు కావడంతో అధికారులు అందుబాటులో ఉండని కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు. ప్రజలు విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.



## మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలి

**- జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ**

**కొత్తగూడెం క్రైం, జూన్ 16 - ప్రభాతవార్త:**

బక్రీద్ పండుగను జిల్లా ప్రజలంతా సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మసీదులు, ఈద్గాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేఉయడం జరిగిందని అన్నారు. బందోబస్తు విధులకు హాజరయ్యే అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా గత 15 రోజులుగా ఏడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలు తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా చర్యవలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తూ అక్రమ రవాణా జరగకుండా నివారిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది మొత్తం బక్రీద్ బందోబస్తులో పాల్గొంటారని తెలిపారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను ప్రజలు నమ్మకూడదని అన్నారు. ముందుగా ఎటువంటి సమాచారం తెలిసినా 100కి ఫోన్ చేసి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని కోరారు. ఎవరైనా మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టం పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అంతర్గతరోడ్లను అద్దంలా తయారుచేస్తాం



**- పినపాక ఎమ్మెల్యే పాయం**

**- రూ.20లక్షల సీసీరోడ్లు ప్రారంభం**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16 :**

ప్రతిగ్రామంలో అంతర్గతరోడ్లను అద్ధంలా తయారుచేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలంలోని విప్పల సింగారం, చెరువుముందు సింగారం గ్రామాలలో రూ.20లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన 7 సీసీరోడ్లను ప్రారంభించి మాట్లాడారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయమని, అన్ని గ్రామాల్లో రోడ్లను అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇప్పటికే అధికారులతో సమీక్షలు నిర్వహించి కొత్తరోడ్లు, డ్రైన్లకు ప్రతిపాధనలు రూపొందించాలని చెప్పడం జరిగిందన్నారు. కొత్త ప్రతిపాధనలు ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి అవసరమైన నిధులు తీసుకురావడం జరుగుతుందన్నారు. తొలుత ఆయన రిబ్బన్ కట్‌చేసి సీసీరోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌ఏఈ రామారావు, ఎలక్ట్రికల్ ఏఈ వేణుగోపాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరుంధతి, ఎంపీవో వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, పాల్వంచ రాములు, కనకయ్య, బల్లెం సురేష్, గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.





